TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 126 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు | సోమవారం, అక్టోబర్ 13 2025 | పేజీలు : 8 | వెల : రూ. 4 /-

MALKAJGIRI | VOLUME : 01 | ISSUE NO : 126 | CHIEF EDITOR : CHINNABABU | Monday,october,13,2025 | PAGES : 8 | RS : 4 /-

విలేకరులు కావలెను

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567 9490617666

## ఎన్డీయే డీల్ ఓకే.. జేడీయూ-బీజేపీ చెలిసగం



**పాట్నా:** ప్రధాని నరేంద్ర మోదీ, ఇతర సీనియర్ నాయకులు ఉన్న బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం తర్వాత సీట్ల కేటాయింపు విషయాన్ని కేంద్రమంత్రి, బీజేపీ సీనియర్ నేత ధర్మేంద్ర ప్రధాన్ ఖరారు చేశారు. జేడీయూ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ కుమార్ ఝా, ఉప ముఖ్యమంత్రి, బీజేపీ నాయకుడు సామ్రాట్ చౌదరి, కేంద్ర మంత్రి చిరాగ్ పాసవాన్? కూడా పోస్టులు పెట్టారు.లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) 29 సీట్లలో పోటీ చేయనుంది. కనీసం 15 సీట్లు కావాలని పట్టుబట్టిన జితన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చాకు ఆరు నియోజకవర్గాలు మాత్రమే దక్కాయి. మిగిలిన ఆరు అసెంబ్లీ విభాగాలు రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహాకు చెందిన రాష్ట్రీయ లోక్ మోర్చాకు వెళ్లాయి. గత కొన్ని రోజులుగా దేశ రాజధానిలో నాయకులంతా ఈ ఒప్పందం స్నేహపూర్వక వాతావరణంలో కుదిరిందని ఏకగ్రీవంగా ప్రకటించారు.అదే సమయంలో ఒప్పందంపై అసంతృప్తిగా ఉన్న జితిన్ రామ్ మాంఝీ సోషల్ మీడియాలో హ్యాండిల్‌లో స్పందించారు. తాను పట్నాకు తిరిగి వస్తున్నారని రాసుకొచ్చారు. చివరి శ్వాస వరకు తాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోనే ఉంటానని స్పష్టం చేశారు. రెండు సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన కుష్వాహా పార్టీని మినహాయించి, ఎన్?డీఏలోని అన్ని ఇతర నియోజకవర్గాలు 2020 ఎన్నికల్లో వరుసగా వారు పోటీ చేసిన నియోజకవర్గాల సంఖ్య కంటే తక్కువ సీట్లలో పోటీ చేయడానికి అంగీకరించాయి.గత ఎన్నికల్లో జేడీయూ 115 సీట్లలో పోటీ చేసింది. ఆ తర్వాత బీజేపీ 110 నియోజకవర్గాల్లో అభ్యర్థులను నిలబెట్టింది. హిందుస్తానీ అవామ్ మోర్చా ఏడు స్థానాల్లో బరిలో దిగనుంది. అప్పుడు లోక్ జనశక్తి పార్టీకి నాయకత్వం వహిస్తున్న పాస్?వాన్? విడిగా పోటీ చేసి 135 సీట్లలో అభ్యర్థులను నిలబెట్టారు. 2020లో మరో ఎన్‌డీఏ భాగస్వామి, మాజీ రాష్ట్ర మంత్రి ముకేశ్ సహానీకి చెందిన వికాస్శీల్ ఇన్సాన్ పార్టీ, ప్రస్తుతం ఇండియా బ్లాక్‌లో ఉంది, నాలుగు సీట్లలో పోటీ చేసింది.2020లో పార్టీ పేలవమైన ప్రదర్శనను దృష్టిలో ఉంచుకుని జేడీయూ, ఈసారి సింహభాగాన్ని కోరుకోలేదని తెలుస్తోంది. 2020లో పార్టీ 43 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఇది బీజేపీ 74 కంటే చాలా తక్కువ. అయితే పరాజయం ప్రధానంగా పాస్?వాన్? తిరుగుబాటు వల్ల అని ఆరోపణలు ఉన్నాయి. పాస్?వాన్? తిరుగుబాటు బీజేపీ ఆదేశం మేరకు జరిగిందని, దాని ఫలితంగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ 17 నెలల స్వల్ప కాలానికి ఎన్‌డీఏ నుంచి బయటకు వచ్చారని అప్పట్లో అనుమానాలు వ్యక్తమయ్యాయి.

## విశాఖలో లోకేశ్ పర్యటన
## సీఎల్ఎస్‌కు శంకుస్థాపన




**విశాఖపట్నం, అక్టోబర్ 12:** విశాఖకు మరో అంతర్జాతీయ ప్రతిష్టాత్మక సంస్థ తరలివచ్చింది. దేశ కృత్రిమ మేధ సాధికారత దిశగా విశాఖలో మొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. భీమిలి నియోజకవర్గం రుషికొండ, మధురవాడ ఐటీ పార్క్‌లోని హిల్ నెంబర్ 3లో సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ ఏర్పాటు చేయబోయే 50 మెగావాట్ల ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్‌తోపాటు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. అంతకుముందు మధురవాడ ఐటీ పార్క్‌కు చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు మంగళ వాయి ద్యాలతో నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం వేద మంత్రోచ్ఛారణల మధ్య ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్ తోపాటు, రుషికొండలో ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు ఆయన శంకుస్థాపన చేసి.. శిలాఫలకాలను ఆవిష్కరించారు.ఈ ఏఐ ఆధారిత డేటా సెంటర్ రాక వల్ల భారతదేశ తదుపరి గ్లోబల్ డిజిటల్ గేట్ వేగా విశాఖ రూపుదిద్దుకోవడంతోపాటు సముద్రపు కేబుల్ కనెక్టివిటీ, ఏఐ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయనుంది. నాస్ డాక్‌లో నమోదైన దేశ ప్రముఖ డిజిటల్ ఐసీటీ సొల్యూషన్స్ ప్రొవైడర్ సిఫీ టెక్నాలజీస్ అనుబంధ సంస్థ సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్.. ప్రభుత్వం కేటాయించిన 3.6 ఎకరాలలో రూ.1,500 కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్‌ను అభివృద్ధి చేయనుంది. తద్వారా వెయ్యి మందికిపైగా ఉద్యోగాలు లభించనున్నాయి. నూతన కేబుల్ ల్యాండింగ్ స్టేషన్(%జూూ%) సదుపాయం వల్ల సముద్రపు కేబుల్ కనెక్టివిటీ మెరుగుపడనుంది.ఈ కార్యక్రమంలో సిఫీ చైర్మన్ రాజు వేగేశ్న, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్స్ హర్షా రామ్, రాజేష్ తిరుమల రాజు, సిఫీ అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ చెన్నకేశవ్‌తోపాటు ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పెన్మత్స విష్ణుకుమార్ రాజు, పి.గణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరం జీవి రావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, గంటా రవితేజ, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, ఐటీసీ అండ్ ఈ సెక్రటరీ కాటంనేని భాస్కర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్, విశాఖ కలెక్టర్ హరేంధిరప్రసాద్ తదితర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వరంగల్ పంచాయితీలో బిగ్ ట్విస్ట్
## ఢిల్లీకి చేరిన వివాదం



**హైదరాబాద్, అక్టోబర్ 12:** ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంత్రుల మధ్య నెలకొన్న పంచాయితీ తాజాగా కీలక మలుపు తిరిగింది. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవహారశైలిపై పీసీసీకి మహిళా మంత్రులు ఫిర్యాదు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఇద్దరు మహిళా మంత్రులు సీతక్క, కొండా సురేఖ.. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై పీసీసీ చీఫ్ ఆదివారం నాడు హైదరాబాద్‌లో స్పందించారు. మంత్రి పొంగులేటిపై మంత్రులు సీతక్క, కొండా సురేఖ ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. తమ ఇంటి సమస్యలను తామే పరిష్కరించుకుంటామని స్పష్టం చేశారు.మరోవైపు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఎమ్మెల్యేలు కొండా సురేఖ, సీతక్క రేవంత్ రెడ్డి కేబినెట్‌లో కీలక శాఖల మంత్రులుగా ఉన్నారు. అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సైతం అదే కేబినెట్‌లో అత్యంత కీలక శాఖ మంత్రిగా కొనసాగుతున్నారు.అయితే, తాజాగా మేడారం జాతరకు సంబంధించి పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ఆయా పనుల టెండర్ల విషయంలో మంత్రుల మధ్య విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. ఈ టెండర్లలో అధిక శాతం పనుల టెండర్లను పొంగులేటి తన వర్గానికి ఇప్పించుకున్నట్లు తెలుస్తోంది.అదీకాక ఇప్పటికే మంత్రి కొండా సురేఖ దంపతులకు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలువురి ఎమ్మెల్యేలకు మధ్య దూరం భారీగా పెరిగింది. అలాంటి వేళ.. జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రితో సైతం విభేదాలు రావడంతో.. ఈ పంచాయితీ కాస్తా ఢిల్లీకి చేరినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు పొంగులేటితో కొండా సురేఖకు మాత్రమే విభేదాలు ఉన్నాయనుకుంటే.. తాజాగా ఆ జాబితాలో సీతక్క సైతం చేరడం గమనార్హం. ఈ నేపథ్యంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పై విధంగా స్పందించారు.

## నకిలీ మద్యం గుర్తించేందుకు
## స్పెషల్ యాప్




**హైదరాబాద్ :** మద్యాన్ని విచ్చలవిడిగా కల్తీ చేసేస్తున్నారు. ఆ కల్తీ మద్యం తాగడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ క్రమంలోనే నకిలీ మద్యం బాటిళ్లను గుర్తించేందుకు ఏపీ ప్రభుత్వం ఒక కొత్త యాప్‌ను రూపొందించింది. ఏపీ ఎక్సైజ్ సురక్షా పేరుతో ఈ యాప్‌ను రూపొందించారు. ఉండవల్లిలో ఈ యాప్‌ను ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆదివారం నాడు ప్రారంభించారు.ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. నకిలీ మద్యం బాటిళ్లను గుర్తించేందుకు ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్‌ను డిజైన్ చేశామని తెలిపారు. ఈ యాప్‌తో స్కాన్ చేస్తే చాలు ఆ బాటిల్‌కు సంబంధించిన వివరాలన్నీ తెలుసాయని పేర్కొన్నారు. స్కాన్ చేశాక తయారీ కేంద్రం, తేదీ, బ్యాచ్ అన్ని వివరాలు తెలుస్తాయన్నారు. ఆ బాటిల్‌ను ఎక్కడ అమ్ముతారో అక్కడే జియో ట్యాగింగ్ అవుతుందని అన్నారు. దాన్ని అమ్మేందుకు వీల్లేదని చెప్పారు. అలా వేరే చోట అమ్మితే నేరమని స్పష్టం చేశారు.

## బిహార్ ఎన్నికల్లో యూపీ ఫ్యాక్టర్




**బిహార్ :** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి కూడా 'యూపీ ఫ్యాక్టర్' పని చేసే అవకాశాలు ఉన్నాయి. బిహార్‌లోని పూర్వాంచల్ ప్రాంతపు 7 జిల్లాల్లో ఉన్న 19 అసెంబ్లీ స్థానాలు ఉత్తర్‌ప్రదేశ్ సరిహద్దుల్లో ఉన్నాయి. అందుకే యూపీ రాజకీయ, సామాజిక సమీకరణాలు, అక్కడి దిగ్గజ నేతల ప్రభావం ఈ సీట్ల ఫలితాలపై పడొచ్చని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. 2020 అసెంబ్లీ పోల్స్‌లో బిహార్‌లోని పూర్వాంచల్ ప్రాంతంలో ఇండియా కూటమి హవా వీచింది. అది అత్యధికంగా 10 సీట్లను కైవసం చేసుకుంది. ఎన్‌డీఏ కూటమికి 8 సీట్లు, బీఎస్పీకి 1 సీటు వచ్చాయి. ఈసారి ఎలాంటి ఫలితం రాబోతోంది? 2020 ఎన్నికల ఫలితాలు చెబుతున్నది ఏమిటి? యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం ఎన్‌డీఏ కూటమికి కలిసొస్తుందా పూర్వాంచల్‌పై పట్టును నిలుపుకునేందుకు ఇండియా కూటమి ఏం చేయనుంది ఈ కథనంలో చూద్దాం.బిహార్‌తో యూపీకి లింక్ ఏమిటి ఔనన్నా, కాదన్నా బిహార్ రాజకీయాలపై ఉత్తర్‌ప్రదేశ్ ప్రభావం ఉంటుందనేది అక్షరాలా నిజం. దీనిపై క్లారిటీకి వచ్చేందుకు మనం బిహార్ రాష్ట్ర భౌగోళిక స్వరూపాన్ని అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. బిహార్‌లోని పశ్చిమ ప్రాంతాన్ని 'పూర్వాంచల్' అంటారు. ఉత్తర్?ప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పు ప్రాంతాన్ని కూడా 'పూర్వాంచల్' అని పిలుస్తారు. బిహార్‌లోని పశ్చిమ ప్రాంతం, ఉత్తర్‌ప్రదేశ్‌లోని తూర్పు ప్రాంతం భౌగోళికంగా పక్కపక్కనే ఉంటాయి. ఈ రెండుప్రాంతాల్లోనూ సారవంతమైన నేలలు ఉన్నాయి. ప్రజలు భోజ్‌పురి భాషను ఎక్కువగా మాట్లాడుతారు. సాంస్కృతిక, సంప్రదాయపరమైన అంశాల్లోనూ సారూప్యత ఉంటుంది. బిహార్‌లోని పూర్వాంచల్ ప్రాంతంలో మొత్తం 7 జిల్లాలు ఉన్నాయి. వీటి పరిధిలోని 19 అసెంబ్లీ స్థానాలు ఉత్తర్‌ప్రదేశ్ బార్డర్‌లో ఉండటం గమనార్హం.

## మద్యం షాపుల టెండర్లకు
## దక్కని ఆదరణ



**హైదరాబాద్ :** ఈసారి మద్యం షాపుల టెండర్ల ప్రక్రియ మందకోడిగా సాగుతోంది. గతంతో పోలిస్తే తక్కువ సంఖ్యలో అప్లికేషన్లు వస్తున్నాయి. వేల సంఖ్యలో దరఖాస్తుల నుంచి.. ప్రస్తుతం వందలకు పరిమితమవుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా దాదాపు ఇలాంటి పరిస్థితే కొనసాగుతోంది. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలో.. క్రితం సారి కంటే మద్యం టెండర్లలో భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. ఈ పరిస్థితికి పలు కారణాలు ఉన్నట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.రాష్ట్ర ఖజానాకు మద్యం టెండర్ల ద్వారా గణనీయమైన ఆదాయం వస్తుంది. పాత మద్యం టెండర్లకు ఈ నెల 30తో గడువు తీరిపోనుండటంతో.. 2025- 2027 సైకిల్‌కి గానూ ఆగస్టు 20న నోటిఫికేషన్ విడుదల చేసింది ప్రభుత్వం. రాష్ట్రంలోని మొత్తం 2,620 మద్య షాపులకు సెప్టెంబర్ 25 నుంచి టెండర్లు ఆహ్వానించింది. ఈ షాపులకు మొత్తం 1,31,954 అప్లికేషన్లు వచ్చాయి. ఒక్కో మద్యం షాపునకు వేలల్లో దరఖస్తులు వచ్చాయి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదు.కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని రెండు అసెంబ్లీ సెగ్మెంట్లలో 32 మద్యం షాపులు ఉన్నాయి. అప్లికేషన్లు మొదలై 15 రోజులు దాటినా.. ఇప్పటివరకు దాదాపు 50 దరఖాస్తులే వచ్చాయి. ఇక ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 2023లో 8,128 అప్లికేషన్లు రాగా.. ఈసారి ఇప్పటివరకు కేవలం 278 అప్లికేషన్లు రావడం గమనార్హం. వనపర్తి జిల్లాలో ఉన్న 36 మద్యం షాపులకు 20 మంది మాత్రమే టెండర్లు వచ్చాయి. కాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనూ అలాంటి పరిస్థితే ఉంది. మొత్తం 287 వైన్స్‌లకు గానూ 315 అప్లికేషన్లు మాత్రమే వచ్చాయి. క్రితం సారి ఈ జిల్లాలో 10, 734 టెండర్లు రావడం గమనార్హం. ఉమ్మడి మెదక్ జిల్లాలో 243 మద్య దుకాణాలకు ఇప్పటివరకు 411 అప్లికేషన్లు వచ్చాయి. దాదాపు అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది.మద్యం దుకాణాలకు దరఖాస్తులు సమర్పించడానికి అక్టోబర్ 18వరకు గడువు ఉంది. అక్టోబర్ 23న మద్యం షాపులకు డ్రా తీయనున్నారు. కాగా ఇంకా ఆరు రోజులే సమయం ఉన్నప్పటికీ పెద్దగా ఆసక్తి చూపకపోడవం గమనార్హం. మరోవైపు.. గడువు దగ్గర పడుతుండటంతో.

## కాంగ్రెస్‌కి ఓటేస్తే
## బుల్డోజర్లు వస్తాయి



**హైదరాబాద్, అక్టోబరు12:** హైదరాబాద్‌లో గరీబోళ్ల ఇళ్లు ఎక్కడుంటే అక్కడికి బుల్డోజర్లు పంపించి.. ఆ ఇళ్లని సీఎం రేవంత్‌రెడ్డి కూలగొట్టిస్తున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు . జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఈ ఎన్నికలో జూబ్లీహిల్స్ ప్రజలకి కారు కావాలో.. బుల్డోజర్ కావాలో నిర్ణయించుకోవాలని కోరారు. తెలంగాణ భవన్‌లో (ఆదివారం) కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో పలువురు నేతలు చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడారు మాజీ మంత్రి కేటీఆర్.గుణపాఠం చెప్పాలి.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక గుణపాఠం చెప్పాలని విమర్శించారు. కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుందని చెబుతున్న ఆ పార్టీ నేతలు.. ప్రస్తుతం రాష్ట్రంలో రెండు సంవత్సరాలుగా అధికారంలో ఉన్నది ఎవరో చెప్పాలని ప్రశ్నల వర్షం కురిపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలు బుద్ధి చెబితేనే కాంగ్రెస్‌కి సోయి వస్తుందని ఎద్దేవా చేశారు. రెండు సంవత్సరాల్లో సంపాదించిన మొత్తం అవినీతి సొమ్మును జూబ్లీహిల్స్‌లో ఖర్చుపెడతారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేతలు ఓటుకు రూ.10,000 ఇస్తారని ఆరోపించారు. బీజేపీ తెలంగాణకి పనికిరాని పార్టీ అని ఆక్షేపించారు. కాంగ్రెస్, బీజేపీలకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటు వేస్తే మోరీలో వేసినట్లేనని విమర్శించారు మాజీ మంత్రి కేటీఆర్.కేసీఆర్ తిరిగి రావాల్సిందే.'హైదరాబాద్ నగరం తిరిగి అభివృద్ధి గాడిన పడాలంటే కేసీఆర్ తిరిగి రావాల్సిందే. అది జూబ్లీహిల్స్ నుంచి మొదలు కావాల్సిందే. కాంగ్రెస్ చేసిన మోసంపై ప్రజలు కోపంగా ఉన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో కాంగ్రెస్ ఓడిపోతేనే నెలకు రూ.4 వేల పెన్షన్లు వస్తాయి. ఆ పార్టీ నేతలు ఇచ్చిన హామీలు అమలు అవుతాయి. ఆరు గ్యారెంటీలని అమలు చేస్తామని చెప్పి ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది. అన్ని అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ గద్దెనెక్కింది. ఈ రెండు సంవత్సరాలుగా ఒక్కటంటే ఒక్క మంచి పని కూడా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేయలేకపోయింది. ఒక్క ఇల్లు కట్టలేదు, ఒక్క ఇటుక పెట్టలేదు, కానీ రూ. 2, 30000 కోట్ల అప్పులని మాత్రం రేవంత్‌రెడ్డి చేశారు.

## నేను ఎవరి మీదా ఫిర్యాదు చేయలేదు



**హైదరాబాద్, అక్టోబర్ 12:** మేడారం ఆలయ అభివృద్ధి పనుల విషయంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కు తాను ఎవరి మీదా ఫిర్యాదు చేయలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. 'సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి విషయంలో ఇద్దరు మంత్రుల మధ్య విభేదాలు అంటూ మీడియాలో వార్తలు వచ్చాయి.. మీడియాలో వచ్చిన వార్తలను పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లా. వీలైనంత త్వరగా వివాదానికి ఫుల్ స్టాప్ పడేలా చూడాలని పీసీసీ చీఫ్ ను కోరాను' అని మంత్రి సీతక్క తెలిపారు.ఆదివాసీ వీర వనితలు సమ్మక్క, సారలమ్మ ఆలయ అభివృద్ధి పనుల చుట్టూ ఏ చిన్న పాటి వివాదం ఉండకూడదన్న ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యేగా, మంత్రిగా పీసీసీ చీఫ్ దృష్టికి మీడియాలో వచ్చిన వార్తలను తీసుకెళ్లానని మంత్రి వివరణ ఇచ్చారు. 'ఆలయ అభివృద్ధి పనులు అత్యంత ప్రాధాన్యమైనవి. వాటి చుట్టూ ఎలాంటి అపార్థాలు లేకుండా, పనులు సజావుగా పూర్తి కావాలి. సున్నితమైన అంశం కావడంతో, వీలైన ంత త్వరగా అపార్థాలు తొలగిపోయి అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగేలా చూడమని కోరాను. అంతే తప్ప నేను ఎవరి మీద పీసీసీ చీఫ్ కు ఫిర్యాదు చేయలేదు' అని సీతక్క అన్నారు.మేడారం ఆలయం అభివృద్ధి మన అందరి బాధ్యతని చెప్పిన మంత్రి.. పనులు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా కొనసాగిస్తున్నామని వివరించారు.

మల్కాజిగిరి

Volume : 1
Issue No : 100

సోమవారం,
అక్టోబర్ 13, 2025

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం వాలంటీర్లు కృషి చేయాలి

### ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్





**నమస్తే భారత్ :-తొర్రూరు:**ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ అన్నారు. తొర్రూరు మున్సిపాలిటీలోని దుబ్బ తండలో జిల్లా కేంద్రంలో ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మీ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం 2వ రోజు ఆదివారం యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. యాదలక్ష్మి వాలంటీర్లకు యోగా సాధన ప్రాముఖ్యతను వివరించారు. 50 మంది వాలంటర్లు ఉత్సాహంగా పాల్గొని ప్లాస్టిక్ భూతాన్ని నిర్మూలిద్దాం- పచ్చదనాన్ని పెంచుదాం, ప్లాస్టిక్ భూతం- ప్రాణాలు ఖతం, ప్లాస్టిక్ వద్దు- కాటన్ ము, ప్లాస్టిక్ నిషేధం- పర్యావరణాన్ని రక్షిద్దాం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా మన శారీరక,మానసిక, ఆధ్యాత్మిక శక్తులను సమతుల్యం చేస్తుందని,ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగ సాధనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు ప్రకృతి మనకు ఇచ్చిన వరమని, అయితే మన అలవాట్ల కారణంగా భూమి ప్లాస్టిక్ వ్యర్ధాలతో నిండిపోవడం వల్ల భూమిని, జలాలను, జంతువులను నాశనం చేస్తున్నాయని అన్నారు. సాధ్యమైనంతవరకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం వస్త్ర సంచులు, జ్యూట్ బ్యాగ్స్ లేదా గాజు పదార్థాలు ఉపయోగించడం అలవాటు చేసుకోవాలని,ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించడంపై వాలంటీర్లు అవగాహన పెంపొందించుకొని, ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రజిని, సమత డిగ్రీ కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ తండా హరీష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఝాన్సీ, నవ్య, అఖిల, త్రిష, మౌనిక, స్రవంతి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి: ఏఎస్ఐ ఆంజనేయులు.





**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు,ఆదివారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రం సింగారం చౌరస్తాలో నారాయణపేట పోలీసులు ఏఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించి సరియైన పత్రాలు లేని వాహనాలకు 36 కేసులకు గాను 18,500/- రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు.వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ.వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించడం వల్ల ప్రమాదాల తగ్గుతాయని మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు సరైన పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు.వాహనాలు నడిపే సమయంలో తప్పకుండా హెల్మెట్, సిట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. మితిమీరిన వేగంతో వాహనాలను నడపరాదు అని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదు, వాహనాలకు సంబంధించిన ఆర్సి, లైసెన్స్ ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించి పోలీసు వారికి సహకరించాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని కోరారు.

# షాద్ నగర్ కుచెందిన అడ్వాకేట్ అంజయ్య కూతురు డిప్యూటీ కలెక్టర్ గా అనుమిత్ర





**షాద్ నగర్** క్రిస్టియన్ కాలనీకి చెందిన అడ్వకేట్ తెల్ల వెంట్రుకల అంజయ్య కుమార్తె అనుమిత్ర ఇటీవల నిర్వహించిన గ్రూప్ పరీక్షల్లో ఘనవిజయం సాధించి డిప్యూటీ కలెక్టర్‌గా నియమితులై, సెప్టెంబర్ 27న విధుల్లో చేరిన సందర్భంలో, షాద్నగర్ ప్రాంతం గర్వించదగిన ఘనత సాధించింది. షాద్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబాయ్ , షాద్నగర్ పట్టణ అధ్యక్షుడు కోరమోని హరిభూషణ్ పటేల్ , మాల్చలం మురళి, జంబుల నర్సిములు,మాల్చాలం రాము, అడ్వకేట్ కాసోజు శివ లీగల్ సెల్,తదితరులు అనుమిత్రను శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు.అదేవిధంగా ఆమె తండ్రి అడ్వకేట్ తెల్ల వెంట్రుకల అంజయ్య గారు, కుంటబడి పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్య టీచర్ లను కూడా శుభాకాంక్షలతో సత్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య మాట్లాడుతూ నిజమైన ఆనందం పిల్లలు ఎదిగినప్పుడు, వారి కృషి ఫలించి కుటుంబానికీ, ప్రాంతానికీ గౌరవం తెచ్చినప్పుడు లభిస్తుంది. అనుమిత్ర వంటి విద్యార్థులు యువతకు ఆదర్శం కావాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ బీజేపీనాయకులు పాల్గొన్నారు.

# అభినయంతో అలరించిన చిన్నారి



**నమస్తే భారత్ షాద్ నగర్ అక్టోబర్12:** అద్భుతమైన ఆహాభావాలతో, అభినయంతో అలరించిన చిన్నారి నృత్యం వీక్షకులను మంత్రముగ్ధుల్ని చేసింది. దేవీ నవరాత్రుల సందర్భంగా మహతి ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో సంగీత నృత్య నిరాజనం, హైదరాబాద్ నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లో ఆదివారం కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ నృత్య ప్రదర్శనలో పట్టణానికి చెందిన ప్రభోదయ డాన్స్ మ్యూజిక్ గురువు రంజు ప్రవీణ శిష్యురాలు అక్షయ చేరి యశోద కు శిశువితాడు గానంపై ప్రదర్శించిన కూచిపూడి నృత్యం, అభినయ ఆహాభావాలతో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. అదేవిధంగా చిన్నారులు సిద్ధి వినాయక, పుష్పాంజలి, రామ రామ, ముద్దుగారే యశోద గానాలపై హితిక, మోక్ష, ఉష్శ్రీ,ధృవిక, నిఖిత ఇచ్చిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు అభిమానులను ఎంతగానో అలరిం చాలి. చిన్నతనం నుంచి నృత్య కలపై ఆసక్తి కలపరుస్తూ ఉన్న చిన్నారులను అభినందిస్తూ ప్రముఖ నాట్య గురువు సజని వల్లభనేని చేతుల మీదుగా మెమెంటోలు, ప్రశంస పత్రాలు అందుకున్నారు.

# రోడ్డున పడ్డ 26 వేల మంది ఎస్సీ ,ఎస్టీ బెస్ట్ అవైలబుల్ స్కీం విద్యార్థులు

### 220 కోట్ల బకాయిలను రెండేళ్ల నుండి చెల్లించని రాష్ట్ర ప్రభుత్వం
### ప్రభుత్వం బకాయిలు చెల్లించేంతవరకు పాఠశాలల్లోకి పిల్లలను రానివ్వమని అక్టోబర్ 6 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగిన ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు.
### పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులను వెంటనే విడుదల చేసి ఎస్సీ ఎస్టీ విద్యార్థులను ఆదుకోవాలి
### తెలంగాణ గిరిజన సంఘం (టీజీఎస్)





**నమస్తే భారత్ :-గార్ల:**రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి 220 కోట్ల రూపాయలను విడుదల చేయాలని తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ వెంకన్న నాయక్, భూక్య హరినాయక్ డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన పేద విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ విద్యను అందించేం దుకు గత 25 క్రితం బెస్ట్ అవైలబుట్ స్కీంను ప్రవేశపెట్టాతన్నారు. ప్రాథమిక తరగతిలో ఒక్కో విద్యార్థికి ఏటా రూ.28.000, ప్రాథమికోన్నత తరగతిలో వసతితో కలిసి రూ.42,000 చొప్పున చెల్లిస్తారని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఎంపిక చేసిన 230 ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య,భోజనం, పుస్తకాలు, బట్టలు, వసతి కల్పిస్తున్నారాని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిధులను చెల్లించడం వలన ఈ పథకం సజావుగా సాగుతూ వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 220 కోట్ల రూపాయలను ప్రైవేటు పాఠశాలలకు బకాయి పడిందని అన్నారు. దళిత గిరిజన విద్యార్థి సంఘాలు గత ఏడాది కాలంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా కాలయాపన చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బకాయిలను చెల్లించకపోవడంతో ఈ పథకంలోని విద్యార్థులకు విద్యతో పాటు భోజనం,వసతి కల్పించలేకపోతున్నామని ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తూ అక్టోబర్ 6 నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించేంతవరకు ఎస్సీ ఎస్టీ విద్యార్థులను పాఠశాలల్లోకి అనుమతించక పోవడంతో పాఠశాలల బయటే పిల్లలు వారి తల్లిదండ్రులు పడిగాపులు కాస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 26 వేల మంది దళిత,గిరిజన విద్యార్థులు చదువుకు దూరమై రోడ్డున పడ్డా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీసం మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి అధికార బలంతో కాంట్రాక్టర్లు, బడా బాబులకు వేలకోట్ల రూపాయలు నిధులను విడుదల చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం దళిత,గిరిజన పేద విద్యార్థుల ఫీజులు చెల్లించక పోవడం అత్యంత బాధాకరమైన విషయం. బెస్ట్ అవైలబుల్ స్కీము చరిత్రలోనే ఎస్టీ, ఎస్సీ విద్యార్థులకు ఇలాంటి అవమానం ఎదు రుకావడం రాష్ట్రంలో ఇదే మొదటిసారి కావడం గమనార్హం. గత వారం రోజులనుగా పాఠశాలలకు వెళ్లకుండా రోడ్డున పడ్డ దళిత గిరిజన విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేయడంలో ఆర్థిక శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన శాఖా మంత్రులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.దళిత,గిరిజన శాసనసభ్యులు తక్షణం స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి విడుదల చేయించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.జిల్లాలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి అన్ని సంఘాలతో చర్చించి ఉద్యమ కార్యాచరణ చేపడతామని తెలియజేశారు.

# మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతలను దర్శించుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

### మేడారం మహా జాతర పనులను నిశితంగా పరిశీలించిన మంత్రి సీతక్క







**ములుగు జిల్లా నమస్తే భారత్(ప్రతినిధి):**స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిద్ధంగా ఉండాలి బీసీ ల వ్యతిరేక పార్టీలు బీజేపీ,బిఆర్ఎస్ లు వ్యవహరించడం బాధాకరం కష్టకాలంలో నాతో నడిచిన మీకు రుణపడి ఉంటా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజా ప్రభుత్వం అందించే పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి కొంత మంది దుర్మార్గులు పని కట్టుకుని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు మేము పని చేస్తాం చేసిన పనులను సోషల్ మీడియాలో ప్రజలకు చేరవేస్తాం ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని సమ్మక్క సారలమ్మ వన దేవతలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల తో దర్శించుకొని మొక్కులు చెల్లించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ బిజెపి పార్టీలో పని కట్టుకొని విమర్శలు చేస్తోందని దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలు, మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు చేదోడు వాదోడుగా నిలబడుతుంది అని సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శమని అన్నారు మహిళా ప్రగతి అంటేనే సమాజ ప్రగతి అన్న మహనీయుడు అంబేద్కర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ప్రతి మహిళా సంఘానికి వడ్డీలేని రుణాన్ని ఇచ్చి.. ప్రతి మహిళను కోటీశ్వరులను చేయడం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి సీతక్క అన్నారు రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంతరెడ్డి అభివృద్ధి సంక్షేమంతో పాటు పేదల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారు ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు నేను మంత్రి అయిన నాటి నుండి ఇప్పటి వరకు ములుగు నియోజక వర్గం లో సుమారు 30 కోట్ల సీడీఎఫ్ నిధులతో దళిత గిరిజన వాడల్లో సిసి రోడ్స్ డ్రైనేజీలు కల్వర్టు లు మంజూరు చెయ్యడం జరిగిందని అదే విధంగా ములుగు నూతన బస్ స్టాండ్ ఏటూరు నాగారం లో బస్ డిపో కు నిధులు 80 కోట్ల రూపాయలతో టూరిజం డెవలప్మెంట్ పంచాయితీ రాజ్ శాఖ నుండి బిటి రోడ్లకు సుమారుగా 310 కోట్ల రూపాయలు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని ఇలా అనేక రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అనినాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే నా దృష్టికి తీసుకురావాలిని సీతక్క అన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉండాలి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మధ్యలోకి తీసుకెళ్లాలి మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కానీ ఎక్కడా మాట్లాడకూడదు పార్టీ కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీట్ చేయడం కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలి పార్టీ కోసం కష్టపడే వారికే స్థానిక సంస్థలలో టికెట్లు ఇవ్వడం జరుగుతుంది అని రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు భూమి లేని రైతు కూలీలను అధ్వానంగా చూశారని రూ.కోట్లు ఉన్న ఆసాములకు మాత్రం రైతు బంధు సాయం ఇచ్చారని మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదల అభ్యున్నతికి దృష్టిలో పెట్టుకుని కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేస్తోందని అన్నారు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తుండటంతో బీఆర్ఎస్ నేతలకు కడుపు మంటగా ఉన్నట్లుందని మంత్రి వర్యులు సీతక్క అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు మేడారం సమ్మక్క సారలమ్మ ప్రధాన పూజారి సిద్దబోయిన జగ్గారావు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు యూత్ మరియు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి





**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో సమాచార హక్కు చట్టం -2005 , 20వ వార్షికోత్సవం సందర్భంగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు పంతిగి చిన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ పాల్గొని, మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం -2005 ,అక్టోబర్ 12న అమలు లోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నము. రాష్ట్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని అధికారికంగా నిర్వహించాలని చెప్పినప్పటికీ కూడా వివిధ జిల్లాల్లో నిర్లక్ష్యం చేస్తూ,ఆర్టీఐ గురించి అవగాహన కల్పించలేకపోతున్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించకుండా,అవినీతిని నిర్మూలించకుండా పోయిందని అన్నారు. ఈ సమావేశంలో లీగల్ అడ్వైజర్ లక్ష్మీనారాయణ,జిల్లా ఇంచార్జీ ఎడ్ల కుర్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా సభ్యులు గజలప్ప,జిల్లా సలహాదారు,జిందప్ప,నారాయణపేట అసెంబ్లీ ఇంచార్జీ గణేష్, అసెంబ్లీ సభ్యులు సంధ కృష్ణ, మాణిక్యాల రమేష్, మండల అధ్యక్షులు వెంకటయ్య, బ్రహ్మయ్య,మురళి, రాము,రవి నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతం లక్ష్యంగా డీసీసీ అధ్యక్షుడి ఎంపిక







### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
### స్టేషన్ ఘన్ పూర్ లో నిర్వహించిన కార్యకర్తల అభిప్రాయ సేకరణ కార్యక్రమం
### పాల్గొన్న మాజీ ఉప ముఖ్య మంత్రి, స్థానిక శాసన సభ్యులు కడియం శ్రీహరి,అబ్జర్వర్లు

**నమస్తే భారత్ షాద్ నగర్ అక్టోబర్12:**కాంగ్రెస్ పార్టీ సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నూతన డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియలో భాగంగా స్టేషన్ ఘనపూర్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ మరియు అభిప్రాయసేకరణ కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ శ్రీ దేబాసిస్ పట్నాయక్, పీసీసీ అబ్జర్వర్ షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.డీసీసీ అధ్యక్షుడి ఎంపిక ప్రజాస్వామ్య బద్దంగా, అందరి అభిప్రాయం మేరకు జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న డీసీసీ ఎంపికలో ప్రక్రియలో అన్ని వర్గాలకు సముచిత స్థానం దక్కుతుంది అన్నారు.పార్టీ శ్రేయస్సు కోసం పని చేసే వ్యక్తికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కోఆర్డినేటర్లు ఎండి.అవేజ్, శ్రీకాంత్ యాదవ్, డీసీసీ అధ్యక్షులు, మాజి శాసనసభ్యులు శ్రీ కొమ్మూరి ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, డైరెక్టర్లు మండల అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే ధర్నాను జయప్రదం చేయాలి

**నమస్తే భారత్ :-తొర్రూరు:**బెస్ట్ అవైలబుల్ స్కీం పథకం సంబంధించి ఫీజు బకాయిలు విడుదల చేయాలనే డిమాండ్ చేస్తూ నేడు సోమవారం ఉదయం 10 గంటలకు తొర్రూరులో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని అడ్మిషన్స్ పేరెంట్స్ కమిటీ డివిజన్ అధ్యక్షుడు మహంకాళి సాయి మల్లు పిలుపునిచ్చారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ పిల్లలు వారి తల్లిదండ్రులు పాఠశాల యూనిఫామ్, బ్యాగులతో ఉదయం 8 గంటల వరకు తొర్రూరు గెస్ట్ హౌస్ దగ్గరికి విధిగా రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి హెచ్. మహేందర్, కోశాధికారి నగేష్ తెలిపారు.

# బిసి రిజర్వేషన్ పేరుతో ముస్లింలకు మద్దతు తోలుపునూరి రమేష్ గౌడ్ విమర్శ

## -బిజెపి ఓబీసీ మోర్చా మహంకాళి-సికింద్రాబాద్ జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ తోలుపునూరి రమేష్ గౌడ్



**నమస్తే భారత్ :-హైదరాబాద్:**బిసి రిజర్వేషన్ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రయత్నిస్తోన్న రాజకీయ పార్టీలపై మండి పడ్డారు. ఈ విషయం పై ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో,ఇది బిసి రిజర్వేషన్ కాదు, బిసి ల ముసుగులో ముస్లిం లకు ఇచ్చే రిజర్వేషన్ అని పేర్కొన్నారు. బిసి లకు ఇప్పటికే 27 శాతం రిజర్వేషన్ ఉండగా, అదనంగా ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ బిసి రిజర్వేషన్' పేరుతో డ్రామా ఆడుతోందని అన్నారు.రమేష్ గౌడ్ మాట్లాడుతూ, చారిత్రాత్మకంగా ముస్లింలు దేశాన్ని 800 సంవత్సరాలు పాలించినప్పటికీ, ఎప్పటికీ వివక్షకు గురి కాలేదని పేర్కొన్నారు. ముస్లింలు బిసిలు ఎలా అవుతారు ఇది బిసిల హక్కులను హరించే ప్రయత్నం అని ప్రశ్నించారు. కొంతమంది బీసీ మేధావులు ఈ చర్యకు ఆలోచన లేకుండా మద్దతు ఇస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు.ముస్లింలు తెలివిగా సైలెంట్ గా ఉంటూ, బిసి నాయకులను ముందు పెట్టి రిజర్వేషన్ల కోసం డ్రామా చేస్తున్నారు అని రమేష్ గౌడ్ అన్నారు.ముస్లింలకు ఇప్పటికే మైనారిటీ హోదా కింద అనేక హక్కులు ఉన్నప్పుడు, అదనంగా బిసి రిజర్వేషన్ పేరుతో ప్రయోజనాలు ఇవ్వడం తగదని కూడా ఆయన స్పష్టం చేశారు.

# మేడారం ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేయాలి

## తుడుం దెబ్బ ములుగు డివిజన్ ప్రధాన కార్యదర్శి కొప్పుల జగన్ డిమాండ్




**ములుగు జిల్లా నమస్తే భారత్(ప్రతినిధి):**మేడారం ట్రస్ట్ బోర్డు స్థానికులతో ఏర్పాటు చేయాలి అని తుడుం దెబ్బ ములుగు డివిజన్ ప్రధాన కార్యదర్శి కొప్పుల జగన్ ప్రభుత్వం ని డిమాండ్ చేశారు వందల కోట్ల రూపాయలు మంజూరు చేసిన ప్రభుత్వం పనులు పర్యవేక్షణ కోసం ట్రస్ట్ బోర్డు ఎందుకు ఏర్పాటు చేయడం లేదో అర్ధం కావడం లేదని వెంటనే లోకల్ వాళ్ళ తో ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు

# వారు నన్ను టార్గెట్ చేశారు

**నిజామాబాద్ , అక్టోబరు 12:** సోషల్ మీడియాలో తనను కొంతమంది టార్గెట్ చేశారని మంత్రి వివేక్ వెంకటస్వామిఆవేదన వ్యక్తం చేశారు. మంత్రిగా తాను ఎంతో కష్టపడి పనిచేస్తున్నప్పటికీ కులం ఆధారంగా కుట్రలు, విమర్శలు చేస్తున్నారని వాపోయారు. ఆదివారం) నిజామాబాద్‌లో మాలల ఐక్య సదస్సులో మంత్రి వివేక్ వెంకట స్వామి పాల్గొని ప్రసంగించారు. మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్‌ని కొంతమంది రెచ్చగొట్టి విమర్శలు చేయించారని ఆందోళన వ్యక్తం చేశారు.జూబ్లీహిల్స్‌లో పార్టీ గెలిస్తే తనకు మంచిపేరు వస్తోందని విమర్శలు చేసున్నారని చెప్పుకొచ్చారు. లక్ష్మణ్ తనపై ఎందుకు విమర్శలు చేస్తున్నారో అర్థం కావడం లేదని తెలిపారు. లక్ష్మణ్ వచ్చినపుడు తాను వెళ్ళిపోతున్నానని అనటం అబద్ధమని పేర్కొన్నారు. తాను మాల జాతి అని మంత్రి లక్ష్మణ్ విమర్శలు చేస్తున్నారని చెప్పుకొచ్చారు. తనకు మంత్రి పదవిపై మోజు లేదని స్పష్టం చేశారు. లక్ష్మణ్‌ని రాజకీయంగా ప్రోత్సహించింది కాకనే అనే విషయం మర్చిపోతున్నారని తెలిపారు. తనమీద ఎందుకు ఇంత ఈర్ష అని..తాను అందరితో కలిసి కట్టుగా ఉంటానని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.

# రాజన్న ఆలయం వద్ద ఉద్రిక్తత భక్తుల ఆందోళన

**సిరిసిల్ల:** వేములవాడ రాజన్న ఆలయం మూసివేతపై కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందించారు. ఆలయ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయం అభివృద్ధి కోసం.. దర్శనలు నిలిపి వేస్తారా అంటూ నిలదీశారు. మరోవైపు రాజన్న ఆలయం ముందు భక్తులు, బీజేపీ నేతల ఆందోళన దిగారు. ఆలయం మూసివేసి రాజన్న భక్తులను అవమానిస్తున్నారా.. అని మండిపడ్డారు. గుడిలో దర్శనాల నిలిపివేతపై అధికారులు పూర్తిగా క్లారిటీ ఇవ్వలేదని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు ఆలయ ఈవోతో బీజేపీ నేతల వాగ్వవాదానికి దిగారు. దర్శనలు నిలిపివేయలేదని ఈవో నచ్చచెప్పే ప్రయత్నం చేస్తున్నారు.వేములవాడలోని శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల నేపథ్యంలో దర్శనాలను నిలిపివేస్తున్నట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. భక్తుల దర్శనాల కోసం భీమేశ్వర స్వామి అలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. స్వామివారికి సమర్పించే ఆర్జిత సేవలు, కోడె మొక్కులు, అభిషేకాలు, అన్నపూజ, నిత్యకల్యాణం, చండీహోమం తదితర మొక్కులు చెల్లించుకునేందుకు భీమేశ్వర సన్నిధిలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు స్పష్టం చేశారు. శ్రీరాజరాజేశ్వర ఆలయంలో కేవలం ఏకాంత సేవలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే ఈ అధికారులు పూర్తిగా సమాచారం ఇవ్వలేదని భక్తులు, బీజేపీ నేతలు ఆందోళనకు దిగారు.

# శ్రీకాంత్ అయ్యంగార్‌పై మా అసోసియేషన్‌కు ఫిర్యాదు

**హైదరాబాద్:** ప్రముఖ నటుడు శ్రీకాంత్ అయ్యంగార్‌పై మా అసోసియేషన్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పిర్యాదు చేశారు. అనంతరం శ్రీకాంత్ అయ్యంగార్‌పై బల్మూరి వెంకట్ విమర్శలు గుప్పించారు. (శనివారం) సైబర్ క్రైమ్‌లో శ్రీకాంత్ అయ్యంగార్‌పైన ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. శ్రీకాంత్ అయ్యంగార్, మహాత్మా గాంధీని విమర్శిస్తూ. సోషల్ మీడియాలో ఉద్దేశ్య పూర్వకంగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. ఎంతో మంది మనోభా వాలు దెబ్బతినేలా ఆయన మాట్లాడుతున్నారని ఆరోపించారు.శ్రీకాంత్ అయ్యంగార్ చేసిన వ్యాఖ్యలతో ప్రజలు గ్రూపులుగా విడిపోయి కొట్టుకునే పరిస్థితి వస్తుందని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తెలిపారు. ఫాదర్ ఆఫ్ ది నేషన్‌పైన ఇటువంటి వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మా అసోసియేషన్‌ను కోరినట్లు చెప్పారు. మా అసోసియేషన్ శ్రీకాంత్ అయ్యంగార్‌పై చర్యలు

# షాద్నగర్ బస్టాండులో పల్స్ పోలియో ప్రోగ్రామ్ ప్రారంభించిన







## షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ డాక్టర్ వి విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ

**నమస్తే భారత్ షాద్ నగర్ అక్టోబర్12:**ఆదివారం షాద్ నగర్ బస్టాండ్లో డిప్యూటీ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ వి .విజయలక్ష్మీ ఆదేశానుసారం,డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సబ్ నేషనల్ డే పల్స్ పోలియో ప్రోగ్రామ్ ను షాద్ నగర్ శాసనసభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ చేతులమీదుగా ప్రారంభించబడింది, శ్రీ వీర్లపల్లి శంకర్ 5 సంవత్సరంలోని పిల్లల కీ పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు షాద్ నగర్ మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కృష్ణారెడ్డి చంది తిరుపతిరెడ్డి , చెన్నయ్య, మార్కెట్ డైరెక్టర్ కరుణాకర్, యాదగిరి, బసవప్ప , సీతారాం, లైబ్రరీ వైస్ చైర్మన్ బాలరాజ్, ప్రవీణ్ , రాము, ముబారక్, చిన్న , ఖదీర్,రాజు నాయక్ , అర్జున్ కుమార్ మరియు డాక్టర్ స్రవంతి , హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు ఎంఎల్ హెచ్ పి వైద్య అధికారులు ముస్తాకిన్ హమ్మద్, దినేష్ , స్టాఫ్ నర్స్ పకీరమ్మ , ఏఎన్ఎంలు శిరీష, భారతి మరియు ఆశాలు పాల్గొన్నారు.

# విద్యలో లంబాడి బిడ్డల విజయాలు అభినందనీయం

## విద్యతో పేదరికానీ జయించి గౌరవాన్ని పొందవచ్చు గ్రూప్ వన్ లో ఉద్యోగం సాధించిన పాత్లావత్ రాజేష్ కి సన్మానించిన సీనియర్ జర్నలిస్టు మల్లికార్జున్ నాయక్ ఆదివాసి గిరిజన యువ నాయకుడు శ్రీనివాస్ నాయక్



**నమస్తే భారత్ షాద్ నగర్ అక్టోబర్12:**విద్యలో రాణిస్తే దేనికైనా సాధించి గౌరవాని పొందవచ్చని సీనియర్ జర్నలిస్టు మల్లికార్జున్ నాయక్ అన్నారు. ఆదివారం నవాబుపేట మండలం ఫతేపూర్ దవాలయంలో గ్రూపు వన్ లో ఉద్యోగం సాధించిన భీమారం గ్రామానికి చెందిన పాత్లావత్ రాజేష్ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రూప్ వన్ లో మున్సిపల్ కమిషనర్ గా ఉద్యోగం పొందిన సందర్భంగా అమ్మవారికి మొక్కులను చెల్లించుకున్నారు. అందులో భాగంగా సీనియర్ జర్నలిస్ట్ మల్లికార్జున్ నాయక్, శ్రీనివాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రూప్ వన్ ఉద్యోగి రాజేష్ నాయక్ కు శాలువలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ నాయక్ మాట్లాడుతూ విద్యతో పేదరికానీ జయించి ఉన్నతమైన స్థానాన్ని పొందవచ్చని అన్నారు. మంచి నడవడిక మంచి విద్యను అలవర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాన్ని పొందవచ్చని గిరిజన బిడ్డ నిరూపించాలని అన్నారు. విజయం పొందాలని కృషి ఉంటే దేనిలో అయినా విజయం సాధించవచ్చని అన్నారు. కాబట్టి చదువులో క్రమశిక్షణను అలవర్చుకొని విద్యలో రాణిస్తే విజయం తథ్యం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ ఆర్.శంకర్ నాయక్, కే.అరవింద్ రాథోడ్, ఎస్. వెంకట్, విజయ్, వి. గణేష్, ప్రవీణ్, వి. వెంకట్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా వెంటనే ఇవ్వాలి

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి కేజీ కేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగౌని,జిల్లా అధ్యక్షులు యమగాని కేజీ కేఎస్ 5వ, మండల మహాసభకు ముఖ్యఅతిథిగా చిలువేరు సమ్మయ్య గౌడ్ గీత కార్మికులకు మోటార్ సైకిల్,సేఫ్టీ మోకులను వెంటనే అందజేయాలి సమ్మయ్య గౌడ్ చిలువేరు






**నమస్తే భారత్ :-కేసముద్రం :**ప్రభుత్వం కల్లుగీత కార్మికులకుఇచ్చిన మాటను నిల బెట్టుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం మానుకోట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యమగాని వెంకన్న గౌని వెంకన్న,సమ్మయ్య గౌడ్ లు అన్నారు. మండల కేంద్రంలోని హరిహర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన కేజీ కేఎస్ 5వ,మండల మహాసభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన మాటను నిల బెట్టుకోవాలని, గీత కార్మికులకు రావలసిన ఎక్స్ గ్రేషియా 20 లక్షలు,ప్రభుత్వం ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఎక్స్‌గ్రేషియా నిధులను వెంటనే అందేలా చూడాలని,గీత కార్మికులకు మోటార్ సైకిల్ లను,సేఫ్టీ మోకులను వెంటనే అందజేయాలని అన్నారు.కల్లుగీత కార్మిక సంఘం మొదటి నుండి కార్మిక సంఘం చేసిన పోరాటాలను ప్రతి ఒక్క గౌడ బిడ్డ గుర్తుపెట్టుకుని ఏమాత్రం తగ్గకుండా అదే స్ఫూర్తిని తర్వాత తరానికి అందించాలని, రాష్ట్రవ్యాప్తంగా లక్షలలో ఉన్న గౌడ బిడ్డలు వారి యొక్క సత్తా చాటుకునే రోజులు వచ్చాయని ప్రతి ఒక బిడ్డ కలిసికట్టుగా కల్లుగీత కార్మిక సంఘం ఐక్యతను ప్రభుత్వానికి చాటి చెప్పేలా చూడాలని ఉన్నారు. కేజీకేఎస్ కు రాష్ట్రస్థాయిలో గుర్తింపు ఉన్నప్పటికీ దానిని బలోపేతం చేయడానికి నా యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీలో రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చేలా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ముందుంటానని, ప్రతి గౌడ కుటుంబానికి ఒక కొడుకులా ముందుండిఅన్ని విధాలుగా అండగా నిలబడి కాపాడుకుంటానని అన్నారు.కేసముద్రం మండల కేజీ కేఎస్ నూతన కమిటీని ప్రకటించారు.అధ్యక్షులు గా బబ్బురి ఉప్పలయ్య,ఉపాధ్యక్షులు మేడి వెంకటేశ్వర్లు, వంగ సంపత్,కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శి జోగు రవీందర్, సభ్యులుగా కదిర సోమయ్య,బుర్ర వెంకన్న,రాంపల్లి వెంకన్న,చిర్లగోని సాయిలు,గడ్డం ప్రభాకర్,గోపగాని వీరన్న,బొమ్మగాని ఎల్లయ్య,సోషల్ మీడియా కన్వీనర్ ముంజాలకుమారస్వామి, కోకన్వీనర్ మేంచు వంశీ లను ప్రకటించారు..

# జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్‌కు షాక్ బరిలోకి టీఆర్ఎస్ పార్టీ




**హైదరాబాద్ :**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్నాకొద్దీ రాష్ట్రంలో రాజకీయం వేడెక్కుతోంది. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మ కంగా తీసుకున్న అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్.. గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. ప్రత్యర్థిని చిత్తు చేసేందుకు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగం టి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. దీంతో ఆయన భార్య మాగంటి సునీత గోపీనాథ్‌ను అభ్యర్థిగా ప్రకటించింది బీఆర్ఎస్. ఇప్పటికే బీఆర్ఎ స్ అభ్యర్థి ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. అంత సాఫీగా సాగుతున్న సమయంలో బీఆర్ఎస్‌కు ఇప్పుడు కొత్త చిక్కు వచ్చి పడింది. జూబ్లీహిల్స్ బరిలో తెలంగాణ రక్షణ సమితి- డెమొక్రటిక్ (టీఆర్ఎస్-డీ) అనే పార్టీ బరిలోకి దిగింది. దీంతో బీఆర్ఎస్‌కు డ్యామేజ్ జరుగుతుందా అనే ప్రశ్నలు ఉత్పన్న మవుతున్నాయి.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌కు షాక్ ఇచ్చింది టీఆర్ఎస్- డీ పార్టీ. ఈ ఉప ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేస్తుందని టీఆర్ఎస్- డీ పార్టీ అధ్యక్షుడు నరాల సత్యనారాయణ వెల్లడించారు. శనివారం (అక్టోబర్ 11) బషీర్?బాగ్ ప్రెస్ క్లబ్లో పార్టీ జెండాతో పాటు వెబ్?సైట్?ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రజల ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా లోగో రూపకల్పన చేశామని తెలిపారు. టీఆర్ఎస్- డీ కొత్త జెండా.. తెలంగాణ ప్రతిబింబం అని అన్నారు. కాగా, జూబ్లీహిల్స్‌లో తమ అభ్యర్థిగా.. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచర్ల మంజూష పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ గట్టి పోటీ ఇస్తుందని నరాలసత్యనారాయణ ధీమా వ్యక్తం చేశారు. గులాబీ దళంలో టెన్షన్..జూబ్లీబిల్స్ ఉపఎన్నికల్లో టీఆర్ఎస్- డీ పార్టీ ఎంట్రీతో రాజకీయం రసవత్తరంగా మారింది. ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గట్టి పోటీ ఇస్తున్నారు. ఇప్పుడు టీఆర్ఎస్ కూడా రావడంతో.. బీఆర్ఎస్ పార్టీలో గుబులు మొదలైంది. ఎందుకంటే.. టీఆర్ఎస్ పార్టీ జెండా, పేరు ఒకేలా ఉండటం పార్టీ శ్రేణులను కలవర పరుస్తోంది. చాలా మంది ఓటర్లకు బీఆర్ఎస్ కంటే ఎక్కువగా టీఆర్ఎస్ అనే తెలుసు. ఇక టీఆర్ఎస్- డీ జెండా కూడా గులాబీ రంగులో ఉండటంతో.. ఓటర్లు తికమక పడే అవకాశం ఉంది. గతంలో కారును పోలిన రోడ్డు రోలర్, రోటీ మేకర్ సింబల్స్‌తో స్వతంత్ర అభ్యర్థులు బరిలోకి దిగితే.. గులాబీ ఓటుబ్యాంకుకు గండి పడిన విషయం తెలిసిందే. ఇప్పుడు కూడా అలా జరిగి ఓట్లు చీలితే.. బీఆర్ఎస్‌కు నష్టం తప్పదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఒక వేళ టీఆర్ఎస్ పార్టీకి.. కారును పోలిన గుర్తు కేటాయిస్తే.. నష్టం తప్పదని అంటున్నారు. దీంతో ఈ ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్-డీ పార్టీ ఏ మేర ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.

# మంత్రి లక్ష్మణ్‌కు నాపై ఎందుకంత ఈర్ష్య



**"నిజామాబాద్ :** నిజామాబాద్ జిల్లాలో మంత్రి వివేక్ వెంకటస్వామి హాట్ కామెంట్స్ చేశారు. మంత్రి లక్ష్మణ్ ఎందుకు తనను టార్గెట్ చేసి విమర్శిస్తున్నాడో అర్థం కావడం లేదని అన్నారు. లక్ష్మణ్‌కు నాపై ఎందుకంత ఈర్ష్య అని ప్రశ్నించారు. కష్టపడి పనిచేస్తున్న నాపై కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అడ్లూరు లక్ష్మణ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని, ఆయనను రాజకీయాల్లో ప్రోత్సహించిందే తన తండ్రి వెంకటస్వామి అని చెప్పారు.ఇంకా ఆయన మాట్లాడుతూ.. 'హైదరాబాద్‌లో జరిగిన మాలల గర్జన వల్ల మాలల్లో ఐక్యత పెరిగింది. దేశంలో ఒక సామాజిక వర్గానికి చెందిన సభ అంత పెద్దగా జరగటం ఇదే మొదటిసారి. మాలల కోసం పోరాటం చేస్తుంటే కొందరు కుట్రలతో సోషల్ మీడియా వేదికగా తనను అవమానించే ప్రయత్నం చేశారు. ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 18 శాతానికి పెంచాలని తీర్మానం చేశాం, కానీ అలా జరగలేదు' అన్నారు.'రోస్టర్ విధానంలో మాలలకు అన్యాయం జరిగింది. పోరాడితేనే ఫలితాలు వస్తాయి. దేశంలో ఇంకా కులవివక్ష ఉంది. మాల ఉద్యోగులకు వేధింపులు తప్పటం లేదు. మంత్రిగా నా పని నేను చేసుకుంటూ పోతున్నా. ఆయన నా మీద కావాలనే విమర్శలు చేస్తున్నారు. మంత్రి లక్ష్మణ్ అంశంలోనూ అనవసరంగా నా పేరు ప్రచారం చేశారు. మంత్రి లక్ష్మణ్‌ను రాజకీయంగా ప్రోత్సహించింది కాకా. మంత్రి లక్ష్మణ్ కావాలనే నా మీద విమర్శలు చేస్తున్నారు' అని వివేక్ ఆరోపించారు.

# వైసీపీ నేతల గుప్తనిధుల వేట పోలీసుల మెరుపుదాడి



**చిత్తూరు:** పెద్దపంజాణి మండలం వీరప్పల్లి కొండపై గుప్తనిధుల తవ్వకాలపై పలమనేరు పోలీసులు మెరుపుదాడి చేశారు. వైసీపీ జిల్లా కార్యదర్శి అధ్వర్యంలో స్వామీలతో కలిసి గుప్తనిధుల కోసం అర్ధరాత్రి తవ్వకాలు చేపట్టారు. ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని తవ్వకాలు చేపట్టిన వ్యక్తులు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్ తరలించారు.అరెస్ట్ అయిన వారిలో పెద్దిరెడ్డి అనుచరుడు, వైసీపీ జిల్లా సెక్రటరీ యర్రబల్లి శ్రీను, చెన్నైకి చెందిన శరవణ ఉన్నారు. అలాగే.. పుంగనూరు మండలం బండపల్లెకు చెందిన శ్రీనివాస్, ప్రకాశ్, శ్రీనివాసరెడ్డి, తవనంపల్లె మండలం పట్నంకు చెందిన రమేష్, జేసిజి డ్రైవర్ సునీల్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. పుంగనూరు మండలంకు చెందిన ఇద్దరు స్వామిజీలు వీరప్పల్లి కొండపై ప్రత్యేక పూజలు చేసినట్లు చెప్పారు. ఆ ఇద్దరు స్వామిజీలు పరారీలో ఉన్నారని వారి కోసం గాలింపు చర్యలు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. నిందితుల నుంచి నాలుగు బైకులు, పూజ సామాగ్రి, గడ్డపారలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# శ్రీశైలానికి ప్రధాని నరేంద్ర మోదీ భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ



**శ్రీశైలం:** ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలంలో పర్యటించనున్నారు. ఈ నెల 16న భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారలను దర్శించుకోనున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో ఏర్పాట్లను నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదివారం పరిశీలించారు. ప్రధాని పర్యటించే ప్రదేశాల్లో హెలిపాడ్, రోడ్డు మార్గం, భ్రమరాంబ గెస్ట్ హౌస్, ఆలయ పరిసరాలు, సేఫ్ హౌస్ తదితర ప్రాంతాల్లో పర్యటించి.. భద్రత ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. వారికి పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైల పరిసర ప్రాంతాలలు, నల్లమల్ల అటవీ ప్రాంతాల్లో గ్రేహౌండ్స్ సాయిధ బలగాలు ప్రధాని పర్యటనకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# గుంటూరు జిల్లాలో మరో పరువు హత్య



**గుంటూరు, అక్టోబర్ 12:** మంగళగిరి నియోజకవర్గంలో పరువు హత్య జరిగినట్లు అనుమానం వ్యక్తమవుతోంది. దుగ్గిరాల మండలం చిలుమూరులో దారుణం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన యువతి.. వేరే మతానికి చెందిన యువకుడిని ప్రేమించినట్లు సమాచారం. అయితే ఆ మతాంతర వివాహం ఆమె ఇంట్లోని వారికి ఇష్టం లేదని తెలుస్తోంది. ఆ క్రమంలో వేరే యువకుడితో వివాహం చేసేందుకు యువతి కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ విషయం తెలిసిన ఆమె.. తన ప్రేమికుడితో వెళ్లిపోయేందుకు సిద్ధమైంది.కుటుంబ సభ్యులు వెంటనే అప్రమత్తమై.. కుల్ డ్రింకులో కుమార్తెకు విషం కలిపించారని తెలుస్తోంది. దీనిని ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు వారు ప్రయత్నించారనే చర్చ సాగుతోంది. తొలుత తెనాలి.. ఆ తర్వాత గుంటూరుకు యువతిని తరలించారు. అయితే తెనాలి ఆసుపత్రికి తరలించగా.. ఆమె పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఆ వెంటనే గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆ యువతి మరణించింది.ప్రస్తుతం ఆమె మృతదేహం గుంటూరు జీజీహెచ్ మార్చురీలో ఉంది. యువతి అంత్యక్రియలకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. మరో వైపు పరువు హత్య అంటూ ప్రచారం జరగడంతో.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అందులో భాగంగా యువతి తల్లిదండ్రులను పోలీసులు విచారిస్తున్నారు. తమ కుమార్తె గత కొన్ని రోజులుగా తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతుందని.. ఆ క్రమంలో పురుగుల మందు తాగిందని పోలీసుల విచారణలో వారు వెల్లడించినట్లు తెలుస్తోంది. ఈ విచారణ కొనసాగుతోంది.ఇంకోవైపు.. దుగ్గిరాల మండలంలో ఇటీవల ప్రేమ వివాహం జరిగింది. దీంతో ప్రేమ వివాహం చేసుకున్న యువకుడిని యువతి అన్న దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. తాజాగా అదే దుగ్గిరాల మండలంలో మరో ఘటన చోటు చేసుకుంది.

# రానున్న మూడు గంటల్లో ఏపీలో భారీ వర్షాలు



**అమరావతి, అక్టోబరు 12 :** వాతావరణంలో నెలకొన్న పరిస్థితుల కారణంగా ఆంధ్రప్రదేశ్ )లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. రానున్న మూడు గంటల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. శ్రీకాకుళం, మన్యం, విజయనగరం జిల్లాల్లోని కొన్నిప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వానలు పడతాయని చెప్పుకొచ్చారు.భారీ వర్షాల నేపథ్యంలో విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు ఆయా జిల్లాల ప్రజలకు పలు జాగ్రత్తలు సూచించారు. ఎవ్వరూ చెట్ల కింద ఉండవద్దని, అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు పేర్కొన్నారు

# జగన్ స్కాంలని బయటపెడతాం మంత్రి లోకేష్ స్ట్రాంగ్ వార్నింగ్



**విశాఖపట్నం, అక్టోబరు12:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ చేసిన స్కాంలు అన్నింటిని బయటపెడుతామని హెచ్చరించారు. తప్పు చేసిన వైసీపీ నేతలని ప్రజా కోర్టులో దోషులుగా నిలబెడతామని వార్నింగ్ ఇచ్చారు. టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలకి 99 పైసలకి భూమిని కేటాయించడం తప్పా అని ప్రశ్నించారు. ఈ విషయంలో జగన్, కోడి గుడ్డు మంత్రి సమాధానం చెప్పాలని నిలదీశారు. రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు.. గ్రేటర్ విశాఖపట్నం 50 శాతం ఏకనామిక్ రీజనల్‌లో ఉంటుందని స్పష్టం చేశారు.(ఆదివారం) విశాఖపట్నంలో మొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లకి మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు.విశాఖపట్నానికి ప్యాలెస్‌లు కట్టాలని టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలు రావడం లేదని చెప్పుకొచ్చారు. టీసీఎస్‌కి నవంబర్‌లో.. కాగ్నిజెంట్‌కి డిసెంబర్‌లో శంకుస్థాపన చేస్తారని తెలిపారు. నవంబర్ 14, 15వ తేదీల్లో పెట్టుబడుల సదస్సు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గూగుల్ ప్రతినిధు లను తాము (సోమవారం) కలుస్తున్నామని తెలిపారు. సింగిల్ లార్జెస్ట్ ఇన్‌వెస్ట్‌మెంట్ సంస్థలని విశాఖపట్నానికి తీసుకు వస్తున్నామని వెల్లడించారు మంత్రి నారా లోకేష్.గ్రేటర్ ఏకనామిక్ రీజియన్‌ని తయారు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో ఐదు లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఉద్ఘాటించారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ లక్ష్యంతో తాము పనిచేస్తున్నామని వివరించారు. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఏపీ ప్రజలను ఒప్పించి, అభివృద్ధి చేసి, పెట్టుబడులు తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, అరకు, పాడేరు ప్రాంతాలని కలుపుతూ ఇంటిగ్రేటెడ్ అప్రోచ్‌తో పనిచేస్తామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# విశాఖ హోటల్లో రామచంద్ర యాదవ్ మోహరించిన పోలీసులు



**విశాఖపట్నం:** బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్‌ను అడ్డుకునేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. ఈ మేరకు రామచంద్ర యాదవ్ ఉన్న మారియట్ హోటల్ వద్దకు చేరుకున్నారు. నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్ వద్దకు వెళ్లకుండా విశాఖలోనే అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నం చేస్తున్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలోని రాజయ్యపేట బల్క్ డ్రగ్ పార్క్ బాధిత మత్స్యకారులకు మద్దతు తెలపడానికి రామచంద్ర యాదవ్ వెళ్లనున్నారు. అయితే.. రామచంద్ర యాదవ్ పర్యటిం చేందుకు అనకాపల్లి జిల్లా పోలీసులు అనుమతి నిరాకరించారు. అయినా. రామచంద్ర యాదవ్ పర్యటించేందుకు సిద్ధమైన నేపథ్యంలో ఆయనను పోలీసులు అడ్డుకునేందుకు సిద్ధం అవుతున్నారు. అనకాపల్లి జిల్లాలో రామచంద్ర యాదవ్ పర్యటిం చరాదు అంటూ ముందస్తుగా నోటీసులు ఇచ్చేందుకు మ్యారియేట్ హెూటల్ వద్దకు పోలీసులు చేరుకున్నారు. బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.తమ ప్రాంతంలో బల్క్ డ్రగ్స్ పార్క్ వద్దు అంటూ కొద్ది రోజులుగా మత్స్యకారులు నిరసనలు, దీక్షలు చేస్తున్నారు. ఫార్మా కంపెనీల ఏర్పాటు వల్ల తమ ప్రాంతంలో సముద్రం కలుషితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సముద్రంపై జీవనోపాధిని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన చెందుతున్నారు. కాగా, నిరసన తెలుపుతున్న మత్స్యకారులుకు మద్దతుగా రామచంద్ర యాదవ్ పర్యటించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో రామచంద్ర యాదవ్‌ను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు.

# యువత కలలు సాకారం చేసేందుకు కృషి చేస్తాం:పవన్ కల్యాణ్



**అమరావతి, అక్టోబరు 12:** యువత కలలు సాకారం చేసేందుకు తాను కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. యువతకి తానూ ఏ సమయంలోనైనా అండగా ఉంటానని పేర్కొన్నారు. యువత కలల సాకారాన్ని నెరవేర్చుకోవడానికి, వారిని అర్థం చేసుకోవడానికి తాను యువతను ఎప్పుడూ కలుస్తూనే ఉంటానని స్పష్టం చేశారు పవన్ కల్యాణ్.అయితే, ఈ క్రమంలో 2018 అక్టోబరు 12వ తేదీన యువకులతో పవన్ కల్యాణ్ మాట్లాడిన ఫొటోను గుర్తుచేసుకుంటూ.(ఆదివారం) సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు మంత్రి నాదెండ్ల మనోహర్ . ఈ నేపథ్యంలో ఈ ట్వీట్‌కి స్పందించి అప్పటి విషయాన్ని గుర్తు చేస్తూ రీ ట్వీట్ చేశారు పవన్ కల్యాణ్. తాము యువతతో జరిపిన సంభాషణ తనకు చాలా స్పష్టంగా గుర్తుందని తెలిపారు. 'యువత ఉచితాలను అడగడం లేదు, వారు ఎలాంటి సంక్షేమ పథకాలను అడగడం లేదు. మాకు 25 సంవత్సరాల భవిష్యత్తు ఇవ్వండి, ఉచితాలను కాదు' అని యువత ఆ సమయంలో తనతో గట్టిగా చెప్పారు. యువత సామర్థ్యాన్ని ప్రభుత్వం ఉపయోగించుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం గ్రామ పంచాయతీల్లో క్లస్టర్ వ్యవస్థ రద్దు




**అమరావతి, అక్టోబరు 12:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ పంచాయతీలను బలోపేతం చేసేందుకు. వాటికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు సంపూర్ణ సంస్కరణలు అమలు చేసేందుకు సిద్ధమయ్యింది. పునర్వ్యవస్థీకరణతో గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చింది. దీనిలో భాగంగా గ్రామ పంచాయతీల్లో క్లస్టర్ వ్యవస్థను రద్దు చేసింది. దీంతో 7,244 క్లస్టర్ల స్థానంలో ఉన్న 13,351 గ్రామ పంచాయతీలు.. ఇక మీదట ఇకపై స్వతంత్ర పరిపాలనా యూనిట్లుగా వ్యవహరిస్తాయి. గ్రామ పంచాయతీలను నాలుగు గ్రేడ్లుగా పునర్ వ్యవస్థీకరించేందుకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వీటితో పాటు అనేక సంస్కరణలు చేయగా.. ఏపీ కేబినెట్ వీటికి ఆమోదం తెలిపింది.నాలుగు గ్రేడ్లుగా గ్రామ పంచాయతీలను విభజించాలని భావించిన ప్రభుత్వం.. 10 వేలు జనాభా దాటిన పంచాయతీలను రూర్బన్ పంచాయతీలుగా గుర్తించింది. వీటిల్లో పట్టణ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించి.. వాటిని రూర్బన్ పంచాయతీలుగా రూపొందించనున్నారు. అలానే గ్రామ కార్యదర్శి హెూదాను.. పంచాయతీ అభివృద్ధి అధికారి (పీడీఓ)గా మారుస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వీటితో పాటు పంచాయతీరాజ్‌లో ప్రత్యేకంగా ఐటీ విభాగం ఏర్పాటు చేసేందుకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపింది.కొత్తగా తీసుకువచ్చిన సంస్కరణల ప్రకారం, గ్రామ పంచాయతీలను స్పెషల్, గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్-3 అనే నాలుగు రకాలుగా వర్గీకరిస్తారు. పట్టణాలకు సమీపంలో.. మైదాన ప్రాంతాల్లో ఉండి.. కనీసం 10,000 జనాభా కలిగి ఉండి.. కోటి రూపాయల ఆదాయం ఉన్న పంచాయతీలను ఇక మీదట రూరల్ అర్బన్ పంచాయతీలుగా పరిగణిస్తారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతాల్లో 5,000 జనాభా ఉన్న పంచాయతీలు కూడా ఈ కోవలోకి వస్తాయి. ఈ రూరల్ అర్బన్ పంచాయతీలు.. పురపాలికల మాదిరిగానే పాలనను కొనసాగిస్తాయి. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 359 పంచాయతీలు ఈ పరిధిలోకి వస్తాయి.గ్రేడ్ 1 కిందకు వచ్చే పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న 359 మంది కార్యదర్శుల వేతనాల పెంపుతోపాటుగా వారికి డిప్యూటీ ఎంపీడీఓ హెూదా కల్పించారు. వీరిని రూర్బన్ పంచాయతీల్లో నియమించనున్నా రు. అలాగే, 359 మంది జూనియర్ అసిస్టెంట్లకు.. సీనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ ఇచ్చి రూర్బన్ గ్రేడ్ పంచాయతీల్లో నియమించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీనితో పాటు పంచాయతీ రాజ్ శాఖలో ప్రత్యేక ఐటీ విభాగం ఏర్పాటు చేయనున్నారుఈ కొత్త వ్యవస్థతో పంచాయతీల్లో ఉద్యోగాల సంఖ్య భారీగా పెరుగుతుందని భావిస్తున్నారు. గతంలో గ్రామ పంచాయతీల్లో కేవలం సర్పంచి, కార్యదర్శి, గుమస్తా, పారిశుద్ధ్య కార్మికులు మాత్రమే ఉండేవారు. ఇప్పుడు ప్రతి పంచాయతీలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, అటెండర్లు, స్వీపర్లు, క్లర్క్/బిల్ కలెక్టర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, వాచ్‌మెన్, స్కావెంజర్లు, ఎలక్ట్రీషియన్/ఫిట్టర్ వంటి ఉద్యోగాలు కూడా రానున్నాయి. అలానే కాంట్రాక్ట్ బేస్డ్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలను గ్రామ పంచాయతీ జనరల్ ఫండ్ నుంచే చెల్లించాలని నిర్ణయించారు. గ్రామ పంచాయతీలకు పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకున్న డిప్యూటీ సీఎం పవన్ సూచనల మేరకు రూపొందించిన ఈ సంస్కరణలకు ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

# చంద్రబాబు సింగపూర్ పర్యటన ఎఫెక్ట్ వంద రోజుల్లోపే కేంద్ర మంత్రి కీలక ప్రకటన



**విజయవాడ :**ఏపీవాసులకు శుభవార్త. విజయవాడ - సింగపూర్ మధ్య కొత్త విమాన సర్వీసు ప్రారంభం కానుంది. విజయవాడ-సింగపూర్ మధ్య ఇండిగో నూతన విమాన సర్వీసు అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ప్రతి మంగళ, గురు, శనివారాల్లో విజయవాడ నుంచి సింగపూర్‌కు ఈ సర్వీసు అందుబాటులో ఉంటుందని రామ్మోహన్ నాయుడు వివరించారు. నవంబర్ 15 నుంచి విజయవాడ- సింగపూర్ ఇండిగో విమాన సర్వీసు ప్రారంభమవుతుందని వెల్లడించారు. ఈ సర్వీసు అందుబాటులోకి వస్తే విజయవాడ నుంచి నేరుగా సింగపూర్‌ఛాంగీ ఎయిర్‌పోర్టుకు చేరుకోవచ్చని మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వివరించారు.మరోవైపు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల సింగపూర్ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. జులై 28వ తేదీన చంద్రబాబు సింగపూర్‌లో పర్యటించారు. ఈ పర్యటన సందర్భంగా విజయవాడ సింగపూర్ విమాన సర్వీస్ ప్రస్తావన వచ్చింది. ప్రవాసాంధ్రుల సమావేశంలో ఈ విషయం గురించి మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. దీనిపై హామీ ఇచ్చారు. చంద్రబాబు హామీ మేరకు వంద రోజుల్లోనే ఈ విమాన సర్వీసును అందుబాటులోకి తెస్తున్నట్లు మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.మరోవైపు స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారంలో.. ప్రవాసాంధ్రుల పాత్ర అత్యంత కీలకమని మంత్రి రామ్మోహన్ నాయుడు అభిప్రాయ పడ్డారు. రాబోయే రోజుల్లో కోటి మందికి పైగా ప్రవాసాంధ్రులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రయాణాలు జరిపే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్నేషనల్ కనెక్టివిటీని విస్తృతపరచనున్నట్లు రామ్మోహన్ నాయుడు వివరించారు. విద్యార్థులు, ప్రజలు, వ్యాపారవేత్తల అవసరాలను దృష్టిలో పెట్టుకుని విజయవాడ సింగపూర్ నూతన విమాన సర్వీసును అందుబాటులోకి తెస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. సింగ పూర్‌లోని ప్రవాసాంధ్రులు ఈ సర్వీసు గురించి ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నారని.. ఈ సర్వీసుతో వారికి విశేష ప్రయోజనం కలుగుతుందన్నారు. విజయవాడ, సింగపూర్ మధ్య వ్యాపార, బంధాలను మరింత బలపరుస్తుందని అభిప్రాయపడ్డారు.

మల్కాజిగిరి

Volume : 1
Issue No : 98

సోమవారం,
అక్టోబర్ 13, 2025

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# ఆడపిల్లలు రాత్రివేళల్లో కాలేజీ బయటకు వెళ్లకూడదు



**కోల్‌కతా:** దుర్గాపూర్‌లోని మెడికల్ కాలేజీ విద్యార్థిని సామూహిక హత్యాచారం ఘటన సంచలనం సృష్టించడంతో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తొలిసారి స్పందించారు. ప్రైవేటు మెడికల్ కాలేజీలో ఈ ఘటన సంభవించినందున తన ప్రభుత్వాన్ని నిదించడం సరికాదని ఆదివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ ఆమె చెప్పారు. కాలేజీ అధికారులు ఆమె భద్రతకు పూచీకత్తు వహించాల్సి ఉంటుందని, రాత్రి వేళ్లలో కాలేజీ బయటకు వెళ్లడానికి అమ్మాయిలను అనుమతించరాదని చెప్పారు. అసలేం జరిగింది?కోల్‌కతాకు 170 కిలోమీటర్ల దూరంలోని షోభాపూర్‌లోని ఒక ప్రైవేటు కాలేజీ ఆవరణలో శుక్రవారం రాత్రి ఈ షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. ఒడిశాలోని జలేశ్వర్‌కు చెందిన ఎంబీబీఎస్ రెండో సంవత్సరం విద్యార్థిని (23) ఒక ఫ్రెండ్‌తో డిన్నర్ చేసి కాలేజీకి తిరిగి వస్తుండగా ఆమెపై దాడి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ముక్కురు వ్యక్తులు ఆమె ఫోనును లాక్కుని, సమీపంలోని వుడెడ్ ఏరియాకు లాక్కెళ్లి అత్యాచారం జరిపారు. అనంతరం ఆమె ఫోను తిరిగి ఇచ్చేందుకు డబ్బులు డిమాండ్ చేశారు.ముగ్గురి అరెస్టుకాగా, ఈ కేసుకు సంబంధించి ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసారు. మరో ఇద్దరు నిందితుల కోసం నిందితులను ప్రశ్నిస్తున్నామని, ఇది చాలా సెన్సిటివ్ కేసు అని అధికారులు తెలిపారు. సాక్ష్యాల సమీకరణకు ఘటనా స్థలికి ఫోరెన్సిక్ టీమ్ వెళ్లిందని, అక్కడి సీసీటీవీ పుటేజ్‌ను కూడా సమీక్షించనున్నామని దుర్గాపూర్ కమిషనరేట్ డీసీ (ఈస్ట్) అభిషేక్ గుప్తా తెలిపారు.ఈ ఘటనపై బీజేపీ నేత సువేందు అధికారి మమతా బెనర్జీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మమత ప్రభుత్వంలో శాంతి భద్రతలు క్షీణించాయని విమర్శించారు. బాధితురాలి తండ్రిని కూడా ఆయన కలిసి న్యాయం కోరుతూ జరిపే పోరాటానికి బాసటగా ఉంటామని చెప్పారు.బాధితురాలి పరిస్థితికాగా, బాధితురాలు బెడ్‌రెస్ట్ తీసుకుంటూ నడవలేని పరిస్థితిలో ఉందని ఆమె తండ్రి తెలిపారు. ఆమె భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. ఒడిశాకు తిరిగి వెళ్లేందుకు అనుమతించాలని కోరారు. ముఖ్యమంత్రి, డీజీ, ఎస్పీ, కలెక్టర్ తమకు సాయం చేస్తున్నారని, అయితే ఇక్కడ ఆమె భద్రతకు ప్రమాదం ఉందనే కారణంగా ఆమెను ఒడిశా తీసుకువెళ్లాలని కోరామని చెప్పారు. మరోవైపు పోలీసు విచారణ జరుగుతోంది. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు భరోసా ఇస్తున్నారు.

# అభ్యర్థులను ఖరారు చేసిన జేడీయూ నాలుగు స్థానాలలో సిట్టింగ్‌లకు ఉద్వాసన



**బీహార్ :** బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమి పార్టీల్లో సీట్ల కేటాయింపుపై ముమ్మర కసరత్తు కొనసాగుతోంది. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ (కు చెందిన జేడీయూ లో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కొలిక్కి వచ్చినట్లు సమాచారం.బీహార్‌లోని మొత్తం 243 స్థానాల్లో 103 స్థానాల్లో జేడీయూ పోటీచేసే అవకాశం ఉంది. దాదాపు అన్ని స్థానాలకు ఆ పార్టీ అభ్యర్థులను ఖరారు చేసినట్లు తెలుస్తోంది. అన్ని స్థానాలను మళ్లీ సిట్టింగులకే కట్టబెట్టినా ఓ నాలుగు స్థానాల్లో మాత్రం ఎమ్మెల్యేలకు ఉద్వాసన పలికినట్లు సమాచారం. వారి పేర్లను మాత్రం పార్టీ ఇంకా వెల్లడించలేదుజేడీయూ పోటీ చేయనున్న స్థానాలను ఇప్పటికే గుర్తించామని, ఆయా స్థానాలకు అభ్యర్థులను కూడా ఖరారు చేశామని జేడీయూకు చెందిన సీనియర్ నేత తెలిపారు. భాగల్‌పుర్, నవాదా, బంకా జిల్లాల్లోని నాలుగు అసెంబ్లీ స్థానాల్లో కొత్త అభ్యర్థులను బరిలో దించుతున్నట్లు ఆయన చెప్పారు. కొత్త అభ్యర్థులను బరిలో దించే నాలుగుస్థానాలకుగాను రెండు స్థానాల్లోని జేడీయూ ఎమ్మెల్యేలు పార్టీలు మారారని వెల్లడించారు.

# ఆపరేషన్ బ్లూస్టార్ పెద్ద పొరపాటు చిదంబరం సంచలన వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ:** ముంబై పేలుళ్లకు ప్రతీకార చర్యలు తీసుకోరాదనే బయట ఒత్తిళ్ల కారణంగా అప్పటి యూపీఏ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందంటూ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేసిన కేంద్ర మాజీ హోంమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం తాజాగా 'ఆపరేషన్ బ్లూస్టార్' పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. స్వర్ణ దేవాలయాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి అప్పట్లో ఇందిరాగాంధీ ఆదేశాలపై నిర్వహించిన సైనిక చర్యను ఒక తప్పిదంగా అభివర్ణించారు. ఈ నిర్ణయంతో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తన ప్రాణాలను కోల్పోయారని చెప్పారు. పాత్రికేయుడు హరిందర్ బవేజా రచించిన 'దే విల్ షూట్ యు, మేడమ్' అనే పుస్తకంపై చర్చ సందర్భంగా చిదంబరం ఈ వ్యాఖ్యలు చేశారు. హిమాచల్ ప్రదేశ్‌లోని కసౌలిలో జరుగుతున్న కుష్వంత్ సింగ్ లిటరేచర్ ఫెస్టివల్‌లో ఆయన పాల్గొన్నారు. 'స్వర్ణదేవాలయం స్వాధీనం చేసుకోవడానికి, మిలిటెంట్లను పట్టుకోవడానికి మార్గం ఉంది. అయితే ఆపరేషన్ బ్లూస్టార్‌తో తప్పుడు మార్గం ఎంచుకున్నారు. ఆ పొరపాటుకు ఇందిరాగాంధీ తన ప్రాణాలను కోల్పోయారని నేను అంగీకరిస్తున్నా. అయితే ఈ పొరపాటు ఆర్మీ, పోలీసులు, ఇంటెలిజెన్స్, సివిల్ సర్వీస్ సమష్టిగా తీసుకున్న నిర్ణయం. ఒక్క ఇందిరాగాంధీని మాత్రమే తప్పుపట్టడం సరికాదు' అని చిదంబరం అన్నారు.ఎవరి పట్ల అగౌరవం లేదు.మిలటరీపై కానీ, అధికారులపై కానీ తనకు ఎలాంటి అగౌరవం లేదని, అయితే స్వర్ణ దేవాలయం స్వాధీనం చేసుకోవడానికి ఎంచుకున్న మార్గం మాత్రం సరికాదన్నదే తన అభిప్రాయమని చిదంబరం తెలిపారు. స్వర్ణ దేవాలయం స్వాధీనానికి ఆర్మీని దూరంగా ఉంచాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు.పంజాబ్ అసలు సమస్య ఏమిటంటేపంజాబ్ ఎదుర్కొంటున్న అసలు సమస్య ఆర్థిక పరిస్థితి అని చిదంబరం అన్నారు. 'పంజాబ్‌లో పర్యటన జరిపినప్పుడు నాకు ఒకటి అర్థమైంది. ఖలిస్థాన్, వేర్పాటువాదం అంటూ జరుగుతున్న రాజకీయ ప్రచారం దాదాపు తగ్గిపోయింది. ఆర్థిక పరిస్థితే అక్కడి ప్రధాన సమస్య. అక్రమ వలసదారులు ఎక్కువగా పంజాబ్ నుంచి వచ్చారు' అని చెప్పారు.గోల్డెన్ టెంపుల్‌ను స్థావరంగా చేసుకుని వేర్పాటువాద కార్యకలాపాలు సాగిస్తున్న జర్నైల్ సింగ్ భింద్రన్‌వాలేను పట్టుకునేందుకు 1984 జూన్ 1న భారత సైన్యం ఆపరేషన్ బ్లూస్టార్ చేపట్టింది. మేజర్ జనరల్ బ్రార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సైనిక చర్య జూన్ 8 వరకూ కొనసాగింది. భద్రతా బలగాలు భింద్రేన్‌వాలేను మట్టుబెట్టింది. అఖల్ తఖ్త్ డ్యామేజ్‌కు దారితీసింది. సైనిక చర్యపై సిక్కు వర్గాల్లో విస్తృత స్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఘటన జరిగిన కొన్ని నెలలకే ఇందిరాగాంధీని ఆమె బాడీగార్డులు కాల్చిచంపారు.

# మైనర్‌పై ఇద్దరు పిల్లల తండ్రి అత్యాచారం



**తమిళనాడు, అక్టోబర్ 12:** దేశ వ్యాప్తంగా ఎక్కడో ఒక చోట బాలికలు, మహిళలపై అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. ఆడది ఒంటరిగా కనిపిస్తే చాలు, దుర్మార్గులు ఎలాగయినా కామవాంఛ తీర్చుకుంటున్నారు. యువకులు మాత్రమే కాకుండా కుటుంబాన్ని పోషిస్తున్న పెద్దవారు కూడా అఘాయిత్యాలు చేస్తున్నారు. చిన్న, పెద్దా తేడా లేకుండా అమ్మాయి అయితే చాలు అన్నట్లుగా వారి జీవితాలను అంధకారం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు. తాజాగా ఇద్దరు పిల్లలున్న ఓ దుర్మార్గుడు సైతం.. ఓ మైనర్ బాలికపై అత్యాచారం చేశాడు. ఈ దారుణ ఘటన తమిళనాడు రాష్ట్రంలో జరిగింది.ఇద్దరు పిల్లల తండ్రి అత్యాచారం చేయడంతో 15 ఏళ్ల మైనర్ బాలిక మగ బిడ్డకు జన్మనిచ్చింది. నామక్కల్ గవర్నమెంట్ ఆసుపత్రిలో మైనర్ ప్రసవించింది. ఈ విషయాన్ని హాస్పిటల్ సిబ్బంది పోలీసులకు అందించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టగా నిందితుడు ఇద్దరు పిల్లలకు తండ్రి అని తేలింది. ఇతని గురించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ముదలైపట్టి ప్రాంతానికి చెందిన సతీష్ కుమార్ స్థానికంగా మెకానిక్ షాపు నడుపుతుంటాడు. 2023లో మైనర్ బాలిక తన స్కూటర్ రిపేర్ కోసం అక్కడికి రాగా అతనితో పరిచయం ఏర్పడింది. కొద్దిరోజుల తర్వాత చదువు మానేసిన బాలిక.. ఆ ప్రాంతంలోనే అతనికి దగ్గరగా ఓ పౌల్ట్రీ ఫామ్‌లో పనిచేయడం మొదలు పెట్టింది. మాటామాటా కలవడంతో వారిద్దరి మధ్య చనువు బాగా పెరిగింది. ఈ క్రమంలోనే ఇద్దరూ ఒంటరిగా కలుస్తుండేవారు.మైనర్‌పై తన కోరికను తీర్చుకోవాలని భావించిన సతీష్ కుమార్.. ఓ రోజు ఏకంగా ఆమెను తన ఇంటికి పిలిపించుకొని అత్యాచారం చేశాడు. దీంతో సదరు బాలిక బాలిక గర్భం దాల్చింది. నెలలు నిండాక ఆసుపత్రిలో బిడ్డకు జన్మనిచ్చింది. పోలీసులు చేసిన దర్యాప్తులో ఈ విషయాన్నంతా సదరు బాలిక వివరించింది. సతీష్ కుమారే తనను ఇంటికి పిలిచి అత్యాచారం చేశాడని పోలీసులకు చెప్పింది. దీంతో బాధితురాలి తల్లిదండులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. నిందితుడు సతీష్ కుమార్‌ను అరెస్ట్ చేశారు. కోర్టు ముందు హాజరుపరిచి అతడిని జైలుకు తరలించారు.

# వికసిత్ భారత్ బిల్డథాన్‌తో యువత ఐడియాలకు రెక్కలు




**న్యూఢిల్లీ:** దేశంలో ఆవిష్కరణలను బలోపేతం చేయడంతో పాటు య ువతను వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వామ్యం చేయడానికి కేంద్రం సరికొత్త కార్యక్రమాన్ని నిర్వహించనుంది. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వికసిత్ భారత్ బిల్డథాన్ 2025 లో ఉత్సాహంగా పాల్గొనాలని దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ మెగా ఇన్నోవేషన్ ఈవెంట్ అక్టోబర్ 13న ఉదయం 10:00 గంటల నుండి రాత్రి 11:00 గంటల వరకు లైవ్ సింక్రొనైజ్డ్ ఇన్నోవేషన్ ఈవెంట్‌గా దేశవ్యాప్తంగా జరగనుంది. ఇది కేవలం పోటీ కాదు.. దేశం కోసం మీ ఇన్నోవేటివ్ ఐడియాలను ప్రపంచానికి చూపించే బిగ్గెస్ట్ ప్లాట్‌ఫామ్ అని చెప్పొచ్చు.10 భాషల్లో సందేశం.మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన సందేశాన్ని నేరుగా విద్యార్థులకు, ప్రాంతీయ భాషల్లో అందించడానికి టెక్నాలజీని ఉపయో గించారు. ఇంగ్లీష్‌తో పాటు, తెలుగు సహా మరో 10 భారతీయ భాషల్లో ఆయన వీడియో మెసేజ్‌లు విడుదల చేశారు. వీటిలో హిందీ, ఒడియా, గుజరాతీ, మరాఠీ, అస్సామీ, పంజాబీ, తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ భాషలు ఉన్నాయి. ఏఐ తో ట్రాన్స్‌లేట్ చేయడం వల్ల భాషాపరమైన అడ్డంకులు ఉండవు. అంతేకాకుండా టెక్నాలజీని వాడి మన భారతీయ భాషలను పెంపొందించడం. దీనివల్ల కమ్యూనికేషన్ ఫాస్ట్గా, యూనివర్సల్గా మారుతుంది.బిల్డథాన్ యొక్క లక్ష్యాలు వికసిత్ భారత్ బిల్డథాన్ 2025 అనేది స్కూల్ పిల్లల కోసం జరుగుతున్న అతిపెద్ద హాకథాన్ అని చెప్పొచ్చు. విద్యా మంత్రిత్వ శాఖలోని పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగం , అటల్ ఇన్నోవేషన్ మిషన్, నీతి ఆయోగ్, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఇది దేశంలోని 6వ తరగతి నుంచి 12వ తరగతి విద్యార్థుల్లోని సమస్యను పరిష్కరించే నైపుణ్యాన్ని బయటికి తీస్తుంది.అక్టోబర్ 13 న ఉదయం 10:00 గంటల నుండి రాత్రి 11:00 గంటల వరకు దేశవ్యాప్తంగా జరిగే లైవ్ సింక్రొనైజ్డ్ ఇన్నోవేషన్ ఈవెంట్‌లో మీరు మీ ఐడియాలను సమర్పించాలి. విద్యార్థుల ఐడియాలు ఆత్మనిర్భర్ భారత్, స్వదేశీ, వోకల్ ఫర్ లోకల్, సమృద్ధ్ భారత్ అనే అంశాలపై ఉండాలి. విన్నర్స్ కి బహుమతులే కాదు, వాళ్ళ ఐడియాలకు ప్రభుత్వం సపోర్ట్ చేసి, పెద్ద స్టార్టప్‌లుగా మారడానికి కూడా హెల్ప్ చేస్తుంది! సో, ఆలస్యం చేయకండి%% మీ స్కూల్ టీమ్‌తో కలిసి ఈ నేషన్ బిల్డింగ్ మూవ్‌మెంట్‌లో భాగం అవ్వండి!

# కోడ్ ఉల్లంఘన ప్రశాంత్ కిశోర్‌పై కేసు



**పాట్నా:** ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారనే ఆరోపణపై జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు (ప్రశాంత్ కిశోర్)పై వైశాలి జిల్లాలోని రఘోపూర్ లో కేసు నమోదైంది. రఘోపూర్ ప్రాంతంలో ప్రశాంత్ కిషోర్ శనివారంనాడు ఎన్నికల ప్రచారం ప్రారంభించిన అనంతరం ఆయనపై స్థానిక సబ్-డివిజినల్ అధికారిఈ ఫిర్యాదు నమోదు చేశారు.రఘోపూర్‌లో ప్రచారం షురఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌కు గట్టి పట్టున్న రఘోపూర్ నుంచి ప్రశాంత్ కిశోర్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. రాహుల్ గాంధీ ఎలాగైతే అమేథీలో ఓడిపోయారో అలాగే తేజస్విని సొంత నియోజకవర్గంలోనే ఓడిస్తామని కిశోర్ తెలిపారు. 'మీ ఎమ్మెల్యే రెండు సార్లు ఉపముఖ్యమంత్రి అయ్యారు. మీ సమస్యలను ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదు' అంటూ తన ఎన్నికల ప్రసంగంలో తేజస్విపై పీకే విమర్శలు గుప్పించారు.దీనికి ముందు పాట్నా నుంచి రఘోపూర్‌కు ప్రశాంత్ కిశోర్ బయలుదేరుతూ, తేజస్వి ఈసారి రెండు సీట్లలో పోటీ చేస్తారని తెలుస్తోందని, ఆయనకు అంత భయమైతే రెండు చోట్లా పోటీ చేయవచ్చని, రాహుల్ గాంధీ 2019లో రెండు సీట్లలో పోటీ చేసిన అమేథీలో ఓడిపోయినట్టే రఘోపూర్‌లోనూ తేజస్వికి ఓటమి తప్పదన్నారు. తేజస్విపై పోటీ చేసే అవకాశంపై అడిగినప్పుడు సూటిగా సమాధానం ఇవ్వలేదు. జన్ సురాజ్ పార్టీ సెంట్రల్ కమిటీ ఆదివారంనాడు సమావేశమవుతుందని, రఘోపూర్ ప్రజల ఫీడ్‌బ్యాక్ ఆదారంగా తగిన అభ్యర్థిని ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు.

# బిహార్‌లో చుట్టూ రాజకీయాలు- తేజస్వీను అన్‌ఫాలో చేసిన తేజ్ ప్రతాప్



**బిహార్:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ బిహార్‌లో ఆర్జేడీ కేంద్రంగానే కీలక పరిణామాలు జరుగుతున్నాయి. ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ తన సోదరుడు తేజస్వీ యాదవ్‌ను ఎక్స్‌లో అన్‌ఫాలో కొట్టారు. ఆయన ఇదివరకే తన చెల్లెళ్లు మిసా, హేమ యాదవ్‌లను అన్‌ఫాలో చేశారు. ఇప్పుడు కేవలం ముగ్గురిని మాత్రమే ఫాలో అవుతున్నారు తేజ్ ప్రతాప్. అది కూడా తన కుటుంబ సభ్యులు తండ్రి లాలూ ప్రసాద్, తల్లి రబ్రీ దేవీ, చెల్లెలు రాజ్‌లక్ష్మీ.మరోవైపు తేజ్ ప్రతాప్ యాదవ్ ఒక మహిళతో రిలేషన్ షిప్‌లో ఉన్నారని ఫేస్‌బుక్‌లో పోస్ట్ పెట్టడం అప్పట్లో వివాదాస్పదంగా మారింది. దీంతో నైతిక సామాజిక విలువలను తీవ్రంగా ఉల్లంఘించినందుకు ఆయన్ను పార్టీ, కుటుంబం నుంచి బహిష్కరిస్తున్నట్లు లాలూ ప్రసాద్ యాదవ్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో తన ఖాతా హ్యాక్? అయ్యిందని తేజ్ ప్రతాప్ పేర్కొన్నారుఅక్టోబర్ 13న జన్‌శక్తి జనతాదళ్ అభ్యర్థుల పేర్లు ఖరారు!అయితే ఆర్జేడీ నుంచి బహిష్కరించిన తర్వాత తేజ్ ప్రతాప్ యాదవ్ జన్‌శక్తి జనతాదళ్‌ను స్థాపించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు తమ పార్టీ అభ్యర్థుల జాబితాను అక్టోబర్? 13న ప్రకటిస్తానని చెప్పారు. ఈ ప్రకటన బిహార్? రాజకీయ రంగంలో కీలక పరణామంగా మారనుంది. తేజ్ ప్రతాప్ యాదవ్ స్వయంగా మహువా అసెంబ్లీ నియోజక వర్గం నుంచి పోటీ చేయనున్నారు. ఎందుకంటే 2015లో హామీలను ఖరారు చేస్తున్నారు. తాము (ఇండియా కూటమి) అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ఇప్పటికే హామీ ఇచ్చారు. పట్నాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రభుత్వం ఏర్పడిన 20 రోజుల్లోపే ఇందుకు సంబంధించి ప్రతిపాదిత చట్టాన్ని తీసుకువస్తామని

# మంత్రి పదవిని వదులుకుంటా



**కన్నూర్:** మలయాళ నటుడు, కేంద్ర పెట్రోలియం, పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి ( ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి నుంచి తాను తప్పుకునేందుకు సిద్ధమేనని, అయితే తన స్థానంలో బీజేపీ నుంచి రాజ్యసభకు కొత్తగా ఎన్నికైన సి.సదానందన్ మాస్టార్‌ను క్యాబినెట్‌లోకి చేర్చుకోవాలని సిఫారసు చేశారు. కన్నూర్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ ప్రతిపాదన చేశారు. సదానందన్ మాస్టార్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.'చాలా నిబద్ధతతో ఈ మాట చెబుతున్నా. నన్ను తొలగించిన తరువాత సదానందన్ మాస్టార్‌ను మంత్రి (కేంద్రంలో)గా చేయండి. కేరళ రాజకీయ చరిత్రలో ఇది ఒక సరికొత్త అధ్యాయం అవుతుందని నేను నమ్ముతున్నా' అని సురేష్ గోపి అన్నారు. సదానందన్ మాస్టార్ ఎంపీ కార్యాలయాన్ని త్వరలోనే మినిస్టీరియల్ ఆఫీస్‌గా అప్‌గ్రేడ్ చేస్తారని తాను ఆశిస్తున్నట్టు చెప్పారు.

# 58 మంది పాక్ సైనికులు హతం 25 ఆర్మీ పోస్ట్‌లు స్వాధీనం: అఫ్ఘానిస్థాన్



**అఫ్ఘానిస్థాన్:** సరిహద్దు ఘర్షణలో తాము 58 మంది పాకిస్థానీ సైనికులను మట్టుబెట్టామని, పొరుగు దేశానికి చెందిన 25 ఆర్మీ పోస్ట్‌లను స్వాధీనం చేసుకున్నామని తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ వెల్లడించారు. అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్ దేశాల సరిహద్దు ప్రాంతాల్లో ఇరు దేశాల బలగాల మధ్య తీవ్ర ఘర్షణలు చోటు చేసుకున్నాయి.పాకిస్థాన్ పదే పదే సరిహద్దు ప్రాంతంలో ఉల్లంఘనలకు పాల్పడుతున్న నేపథ్యంలో ఈ చర్యలకు దిగినట్టు అఫ్ఘానిస్థాన్ పేర్కొంది. పాక్ తమ దేశ రాజధాని కాబూల్‌లోని ఓ మార్కెట్‌పై బాంబు దాడులకు పాల్పడిందని అఫ్గాన్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో పాక్ సైనికులను లక్ష్యంగా చేసుకుని అఫ్గాన్ ప్రతీకార దాడులకు పాల్పడినట్టు సమాచారం.దాదాపు వారంపాటు భారత్‌లో పర్యటించేందుకు అఫ్ఘాన్ మంత్రి ముత్తకీ వచ్చారు. అయితే, అక్టోబర్ 10న ఢిల్లీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళా జర్నలిస్టులకు పిలుపు అందకపోవడం విమర్శలకు దారి తీసింది. ప్రముఖ జర్నలిస్టులు, ప్రతిపక్ష నేతలు, మహిళా హక్కుల సంఘాలు విమర్శలు గుప్పించారు. ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా, భారతీయ విమెన్స్ ప్రెస్ కోర్ గ్రూప్ కూడా మండిపడింది. ఇది తీవ్ర వివక్షాపూరిత చర్య అని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ చర్యను ఏ రకంగానూ సమర్థించుకోకూడదని కుండ బద్దలు కొట్టింది.ఇలా అన్ని వైపుల నుంచి విమర్శలు ఎక్కువవడంతో తాలిబాన్లు దిద్దుబాటు చర్యలకు దిగారు. మీడియా వారందరికీ తాజాగా ఆహ్వానం పలికారు. ఈ సమావేశంలో అందరికీ చోటు ఉందని అన్నారు. అఫ్ఘానిస్థాన్ అధికార పగ్గాలను 2021లో తాలిబన్లు చేజిక్కించుకున్న విషయం తెలిసిందే. ఆ తరువాత తొలిసారిగా తాలిబాన్ మంత్రి ముత్తకీ భారత పర్యటనకు వచ్చారు. అఫ్ఘాన్‌లో తమ పాలనకు అంతర్జాతీయ గుర్తింపు కోసం ప్రయత్నిస్తున్న తాలిబాన్లు.. భారత్‌తో సహా పలు దేశాలతో దౌత్య సంబంధాలు పునరుద్ధరించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో రష్యా జులైలో తాలిబాన్ ప్రభుత్వాన్ని గుర్తించింది. అక్కడి ప్రభుత్వాన్ని గుర్తించిన తొలి దేశంగా నిలిచింది.మరోవైపు పాక్, అఫ్ఘాన్ మధ్య తాజాగా ఘర్షణలు భగ్గుమన్నాయి. ఇటీవల కాబుల్‌పై పాక్ దళాల వైమానిక దాడికి ప్రతిగా తాలిబాన్లు సరిహద్దు వెంబడి పాక్ సైన్యంపై దాడికి దిగారు. ఈ దాడుల్లో పలువురు పాక్ సైనికులు మరణించారు. పలు పాక్ ఔట్‌పోస్టులను కూడా తాలిబాన్లు స్వాధీనం చేసుకుంది. తమ దాడుల్లో 58 మంది పాక్ సైనికులు హతమయ్యారని, 30 మంది గాయపడ్డారని అఫ్గాన్ ప్రభుత్వం ప్రకటించింది కాగా, అఫ్గాన్ విదేశాంగ మంత్రి ఆమిర్ ఖాన్ ముత్తాఖీ భారత పర్యటనలో ఉన్న సమయంలో పాకిస్థాన్ దాడులకు దిగింది . అఫ్ఘానిస్థాన్‌లోని తెహ్రిక్ ఇ తాలిబన్ చీఫ్ నూర్ వాలి మొహ్సూద్ స్థావరంపై పాకిస్థాన్ యుద్ధ విమానాలతో దాడి చేసినట్టు వార్తలు బయటకు వచ్చాయి. అయితే ఈ దాడుల గురించి పాకిస్థాన్ యంత్రాంగం ఎటువంటి ప్రకటనా చేయలేదు.

# సైనిక స్థావరాలపై తాలిబన్‌ల దాడి



**అఫ్ఘానిస్థాన్:** పాకిస్థాన్ దేశాల సరిహద్దుల్లో ఇరు దేశాల సైన్యాల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పాక్ సేనలు అఫ్ఘాన్ రాజధాని కాబూల్ పై దాడికి పాల్పడగా.. ప్రతీకారంగా తాలిబన్ సైన్యం పాక్ సైనిక స్థావరాలపై దాడులు చేసింది. ఈ క్రమంలో తాము 58 మంది పాకిస్థానీ సైనికులను మట్టుబెట్టామని అఫ్ఘానిస్థాన్ ప్రకటించింది. ఇస్లామాబాద్ పదేపదే తమ సరిహద్దుల ఉల్లంఘనలకు పాల్పడిన నేపథ్యంలో ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు అఫ్గాన్ తెలిపింది. ఐసిస్ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించొద్దని పాకిస్థాన్‌ను హెచ్చరించింది. కాబుల్‌తోపాటు ఓ మార్కెట్‌పై పాకిస్థాన్ బాంబు దాడులు చేసిందని ఇటీవల అఫ్గానిస్థాన్ ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే పాక్ దళాలే లక్ష్యంగా ప్రతీకార దాడులు చేపట్టినట్లు తెలిపింది.

## శబరిమల శోభాయాత్రను ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్.





**కరీంనగర్, అక్టోబర్ 12** కరీంనగర్ భగత్‌నగర్ హరిహర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, కరీంనగర్ నుండి శబరిమలకు బయలుదేరనున్న గడప నాగరాజు గురుస్వామి మరియు శోభాయాత్ర బృందానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన చేతుల మీదుగా శోభాయాత్రను ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, ఆలయ చైర్మన్ యాగండ్ల అనిల్ కుమార్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ , దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**రామగిరి /పెద్దపల్లి, అక్టోబర్ 12 :**
రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో నివాసం ఉండే బాకం రామ్మూర్తి కల్వచర్ల గ్రామము ఇతను దసరా పండుగ కోసము తన బందువుల ఇంటికి వెళ్ళి ఆదివారం రోజున ఉదయం 9 గంటలకు పెద్దపల్లి నుండి కల్వచర్లకు తన ఇంటికి వచ్చేసరికి తలుపులు తెరిచి ఉండడం తో వెంటనే తన ఇంట్లోకి వెళ్లి చూసేసరికి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తన బీరువా పగలగొట్టి అందులోని నాలుగు తులాల బంగారు ఆభరణాలు దొంగిలించినారనీ అనుమానం తో రామగిరి పోలీసులకి సమాచారం ఇచ్చారు.అనంతరం పోలీసులు విచారణ చేయగా దొంగలించిన సొత్తు సుమారు లక్ష రూపాయలు విలువ ఉంటోంది అని పోలీసులకి చెప్పడం తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రామగిరి ఎస్ ఐ శ్రీనివాస్ అన్నారు.

## హెల్త్ క్యాంపును ప్రారంభించిన మంత్రి సీతక్క




**ములుగు, అక్టోబర్ 12** మారుమూల గ్రామాల్లో ఉండే నిరుపేద ప్రజలకు సేవ చేయాలని ఈ ప్రాంత సోదరులు తుమ్మ ప్రభాకర్ రెడ్డి తుమ్మ శ్రీధర్ రెడ్డి లు వారి తల్లి తండ్రి లు మరియు వారి కుమారుడి జ్ఞాపకార్థం ఈ ప్రాంతములో పేదలకు సేవ చేయాలని ఉద్దేశంతో ఈ లాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అని మంత్రి సీతక్క అన్నారు. అదివారం ఏటూరు నాగారం మండలం చిన్నబోయిన పల్లి గ్రామంలో కాలోజీ నారాయణ రావు హెల్త్ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో తుమ్మ ప్రభాకర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్ ను మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టిన వారు గిట్టక తప్పదు కానీ మనం పుట్టిన ఊరికి ఈ ప్రాంతానికి ఏమీ చేశాం అనేది ముఖ్యమని మంత్రి సీతక్క అన్నారు.అనంతరం పాఠశాల లో ఉన్న విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ మరియు తుమ్మ ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు.



**ములుగు, అక్టోబర్ 12** జిల్లా కలెక్టరేట్ లో సోమవారం (13/10/2025) రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఎస్ ఎస్ తాడ్వాయి మండలం లోని మేడారం లో శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర 2026 ఏర్పాట్ల పై ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశంనిర్వహించనున్నందున, ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.వచ్చే సోమవారం యథావిధిగా జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమాన్నినిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

## సిపిఎస్ రద్దు కొరకు కృషి చేస్తా

### జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల అక్టోబర్ 12** ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమల కొరకు కృషి చేస్తానని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు ఈరోజు స్థానిక ఎల్జి గార్డెన్ జగిత్యాలలో పి ఆర్ టి యు టీఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కొరకు కృషి చేస్తానని వారన్నారు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కొరకు కృషి చేస్తానని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 30 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే అని వారన్నారు ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథి పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే ఉద్యోగ ఉపాధ్యాయులకు క్యాష్ లెస్ హెల్త్ స్కీము వర్తించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అదేవిధంగా నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ త్వరలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతుందని అన్నారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ మాట్లాడుతూ టెట్ పై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేస్తుందని అదేవిధంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ నెలవారీగా 700 కోట్లు ఆర్థిక శాఖ విడుదల చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని అన్నారు. కరీంనగర్ ఉపాధ్యాయ శాసనమండలికి పోటీ చేసిన అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇటీవల పదోన్నతి పొందిన 153 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

## సుంకులమ్మ గుడి నూతన నిర్మాణానికి రూ.55 వేల విరాళం

### సీఐ వెంకటేశ్వర్లు ఆర్థిక సహాయం





**వనపర్తి, అక్టోబర్ 12 :** జిల్లాలోని చిన్నంబావి మండలం పెద్దమారూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సుంకులమ్మ ఆలయ నిర్మాణానికి పెద్ద మారూర్ గ్రామ నివాసి అయిన సీఐ చక్కెర వెంకటేశ్వర్లు తన వంతు సహాయం గా రూ.55,000 విరాళాన్ని అందజేశారు. ప్రస్తుతం మోత్కూర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా సీఐ సి. వెంకటేశ్వర్లు విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గత ఫిబ్రవరి 3న గ్రామస్తుల ఆహ్వానం మేరకు సుంకులమ్మ గుడి భూమి పూజలో కార్యక్రమం లో పాల్గొన్నప్పుడు ఆలయ నిర్మాణానికి రూ.55 వేల విరాళం ప్రకటించారు. అని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ఫిబ్రవరి 3న గ్రామస్తుల ఆహ్వానం మేరకు సుంకులమ్మ గుడి నిర్మాణం భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. చాలా ఏళ్ల నుంచి పూజలు అందుకుంటున్నవంటి గుడి ఎప్పుడో పెద్దలు కట్టించిన రాతి గుడిని తొలగించి అతి పురాతనమైన సుంకులమ్మ గుడి చాలా ఏళ్ల నుండి నిర్మాణం పునరావతం కావడం వల్ల పునర్నిర్మానం చేయాలని గ్రామస్తులందరూ కలిసి గుడి నిర్మాణం చేయాలని ఆ రోజు గుడి నిర్మాణానికి భూమి పూజ చేయడానికి వచ్చినప్పుడు 55 వేల విరాళంగా ప్రకటించారు. ఈ రోజు అందజేశారు. అలాగే మా అమ్మ చక్కెర పకీరమ్మ చేతుల మీదగా డబ్బులు ఆలయ నిర్మాణం కోసం రూ.,55 వేల రూపాయలను గ్రామస్తులకు అందజేస్తున్నాను అని పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్థులు సీఐ వెంకటేశ్వర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## దీపావళి పండుగ సందర్భంగా టపాసుల దుకాణదారులు తప్పకుండా సంబంధిత డివిజినల్ స్థాయి పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



**కొత్తగూడెం, అక్టోబర్ 12:** దీపావళి పండుగ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు నెలకొల్పేవారు వారి సంబంధిత డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం నుండి ధరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో వెల్లడించారు.దానికి సంబంధించిన ఇతర సమాచారం కోసం సంబంధిత డివిజనల్ స్థాయి పోలీస్ అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఎవరయినా సంబంధిత డివిజనల్ పోలీస్ అధికారి నుండి అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలను నెలకొల్పినట్లయితే వారిపై ఎక్స్ ప్లోజివ్ యాక్టు - 1884 మరియు రూల్స్ 1933 సవరణ 2008 ప్రకారంగా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొనబడునని ఆయన హెచ్చరించారు. టపాకాయల దుకాణాదారులు తప్పక ఈ క్రింది నిబంధనలు పాటించాలని, టపాకాయల దుకాణాలు సంబందిత నిర్ణయించిన ఖాళీ ప్రదేశాలలో నెలకొల్పవలెను. ఖాళీ ప్రదేశానికి సంబంధించిన ఎన్.ఓ.సి సర్టిఫికేటు పొందుపర్చాలని ఆయన సూచించారు. ఒక క్లస్టర్లో 50 షాపులకు మించరాదని, జనావాస ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపుల ఏర్పాటు చేయరాదు.అదేవిధంగా కళ్యాణ మండపాలలో మరియు సమావేశాల కేంద్రాలలో టపాకాయల దుకాణాలు నెలకొల్పరాదని, తాత్కాలిక టపాకాయల దుకాణాల వద్ద అగ్ని ప్రమాదాలు సంభవించకుండా దుకాణదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సంభంధిత అన్ని శాఖల నుండి అనుమతి పత్రాలను పొందిన తర్వాతనే దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని, దుకాణదారులు తమ సమీపంలో ఇసుక మరియు తగినంత నీటిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయురాలి ఆకస్మిక మరణం

### మృతురాలికి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించిన స్థానిక ఎంఈఓ ప్రభాకర్ సంతాపం వ్యక్తం చేసిన ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు



**వెంకటాపూర్, అక్టోబర్ 12** ములుగు జిల్లా వెంకటాపూర్ (రామప్ప) మండల కేంద్రంలోని బాలికల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు బర్ల జయప్రద ఆదివారం ఉదయం ఆకస్మిక మరణం చెందారు. గత నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతూ ప్లేట్ లెట్స్ తగ్గడంతో శుక్రవారం రోజున హైదరాబాద్ అపోలో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం మరణించారు. వారి స్వగ్రామమైన ఖాజీపేట మండలం సోమిడి గ్రామంలోని వారి ఇంటి వద్ద మండల విద్యాధికారి తాళ్ళపెల్లి ప్రభాకర్ పరామర్శించి వారి భౌతిక కాయానికి పూలమాల వేసి వారి కుటుంబాన్ని కలిసి ఎలా జరిగిందని తెలుసుకుని విచారం వ్యక్తం చేసి, సంతాపం తెలియజేయడమైనది. తను చాలా ఆక్టివ్ గా ఉండేదనీ, విధుల పట్ల నిబద్ధత కలిగి పని చేసేవారని, పాఠశాల గూర్చి పిల్లల గూర్చి పదే పదే పరితపించేవారని గుర్తు చేసుకున్నారు. తన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగుంట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, సీనియర్ రిటైర్డ్ ఎల్ఎఫ్ఎల్ ఎచ్ఎం వేల్పుగొండ రవీందర్, టిపియుఎస్ సంఘం జిల్లా అధ్యక్షులు సల్లగొండ పద్మాకర్ రెడ్డి, ఎస్సీఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షులు జనగాం బాబురావు, లక్ష్మీదేవిపేట ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ఎచ్ఎం సూత్రాల రవి, పాలంపేట ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ఎచ్ఎం నల్లా రాజిరెడ్డి, పత్తిపల్లి ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ఎచ్ఎం మధు, బూరుగుపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు పూర్ణిమ, వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు చెన్నకేశవ రావు, నల్లగుంట ఉపాధ్యాయురాలు సంధ్యారాణి, గుంటూరుపల్లి ఉపాధ్యాయురాలు రజిత మరియు ఎమ్ఐఎస్ కోఆర్డినేటర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ ఎన్నికకు పలువురు నాయకులు నామినేషన్

### 13న ఏఐసీసీ అబ్జర్వర్ జాన్సన్ అబ్రహం భూపాలపల్లికి రాక.
### భూపాలపల్లి నియోజకవర్గం నాయకుడికె అవకాశం?
### -బరిలో పలువురు యువ నాయకులు పోటీ.



**భూపాలపల్లి,అక్టోబర్ 12** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ (డీసీసీ)జిల్లా అధ్యక్షులు గా పలువురు నాయకులు తమ నామినేషన్ పత్రాలను జిల్లా అధ్యక్షులు , రాష్ట్ర ట్రేడ్ ప్రమోషనల్ కార్పొరేషన్ చైర్మన్ ఐయిత ప్రకాష్ రెడ్డి గారికి ఆదివారం రోజున దరఖాస్తులను సమర్పించారు .ఈనెల 13న ఏఐసీసీ అబ్జర్వర్ జాన్సన్ అబ్రహం గారు భూపాలపల్లి జిల్లా అధ్యక్ష ఎన్నికకు రానున్నడంతో ముందస్తుగా జిల్లా అధ్యక్షులుగా పోటీ పడుతున్నటువంటి అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సమర్పించాలనీ అనడంతో హోరా హోరిన నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. నామినేషన్ వేసిన వారిలో రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, రాష్ట్ర పిసీసీ సభ్యులు చల్లూరి మధు, రాష్ట్ర నాయకులు కటంగూరి రామ్ నర్సింహారెడ్డి, భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు ఇస్లాంవత్ దేవన్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్,అప్పం కిషన్ ల తో పాటు పలువురు నాయకులు నామినేషన్ పత్రాలను సమర్పించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా డిసిసి ఎన్నిక ప్రక్రియ లో భాగంగా పలువురు నేతలు తమ నామినేషన్ పత్రాలను జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐయిత ప్రకాష్ రెడ్డి కి సమర్పించారు కాగా భూపాలపల్లి జిల్లాలో భూపాలపల్లి, మంథని రెండు నియోజకవర్గాలు ఉండగా మంథని యోజకవర్గ ఎమ్మెల్యేగా రాష్ట్ర ఐటి శాఖ మంత్రిగా దుద్దిల్ల శ్రీధర్ బాబు కొనసాగుతున్నారు. అలాగే భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గండ్ర సత్యనారాయణ రావులు కొనసాగుతున్నారు.కాగా రాష్ట్ర మంత్రివర్గంలో జిల్లా నుండి ఉన్నటువంటి శ్రీధర్ బాబు తన నియోజకవర్గం లో ఉన్నటువంటి పలువురు నేతలకు ట్రేడ్ ప్రమోషనల్ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రకాష్ రెడ్డి,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా కోట రాజబాబు, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా దండు రమేష్ లకు నామినేటెడ్ పదవులలో అవకాశాలు కల్పించడం జరిగింది. కాగా భూపాలపల్లి జిల్లా డిసీసీ అధ్యక్షునిగా భూపాలపల్లి నియోజకవర్గం చెందిన నాయకునికే దక్కుతున్నటువంటి ఆశాభావం పలువురులో వ్యక్తం అవుతుంది. కాగా దీనిలో పలువురు యువ నాయకులు సైతం పోటీపడుతున్నారు. అధికార పార్టీ కావడంతో జిల్లా ఎఐసిసి అధ్యక్ష బాధ్యతలు ఎవరికి దక్కుతాయో అని పలువురు నాయకులు ఉత్సాహంతో ఎదురుచూస్తున్నారు.

## పాండవుల గుహలను సందర్శించిన హెరిటేజ్ వాలింటర్స్.



**భూపాలపల్లి,అక్టోబర్ 12**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రఖ్యాత పాండవుల గుహల ను వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ ఆదివారం రోజున సందర్శించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్ప దేవాలయం దగ్గర పది రోజులు హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్ 2025ను కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు , శ్రీధర్ రావు లు నిర్వహిస్తున్నారు. పర్యాటకశాఖ తెలంగాణ ప్రభుత్వం సహకారంతో నిర్వహిస్తున్న ఈ క్యాంపు శిక్షణలో భాగంగా 5వ రోజు పాండవుల గుహలను సందర్శించారు. .వీరికి ఉమ్మడి వరంగల్ జిల్లా అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ పాండవుల గుహల చరిత్రను వాటి ప్రాముఖ్యతను వివరించారు. అలాగే క్యాంప్ కోఆర్డినేటర్ గా శ్రీధర్ రావు వ్యవహరిస్తున్నారు పాండవుల గుహల ను స్థానికుడు రావుల తిరుపతి తో పాండవుల గుహల లోని అన్ని ప్రదేశాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పాండురంగారావు గారు శ్రీధర్ రావు గారు శ్రీనివాస్ గారు డాక్టర్ కృష్ణ సూర్య కిరణ్ మరియు అటవీ శాఖ సిబ్బంది శ్రీక రావుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన.......







**సుల్తానాబాద్, అక్టోబర్ 12** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ వారిచే సిపిఆర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అనీష్ పబ్బ మాట్లాడుతూ, ఆకస్మికంగా గుండెపోటు వచ్చినప్పుడు సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడటం ఎలా అని చేసి చూపించి, శిక్షణ ఇచ్చారు. గుండెపోటు నివారణ, ముందు జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఐల రమేష్, మంద శ్రీనివాస్ గౌడ్, అమీర్ శెట్టి రాజలింగం, చొప్పరి సుమన్, కొమురవెల్లి భాస్కర్, వాకర్ సభ్యులు, మెడికవర్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాయి సుదర్శన్ గాయంపై బీసీసీఐ క్లారిటీ



వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో గాయపడిన టీమిండియా యువ క్రికెటర్ సాయి సుదర్శన్ ఆరోగ్యంపై బీసీసీఐ తాజాగా కీలక అప్‌డేట్ ఇచ్చింది. ఫ్యాన్స్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సుదర్శన్ గాయం తీవ్రమైనది కాదని బోర్డు స్పష్టం చేసింది. రెండో రోజు విండీస్ ఓపెనర్ జాన్ క్యాంప్‌బెల్ కొట్టిన బంతిని అద్భుతమైన ఫీల్డింగ్‌తో క్యాచ్ పట్టుకొని పెవిలియన్ బాట పట్టించాడు సాయి సుదర్శన్. అయితే ఆ సమయంలో చేతికి బలమైన దెబ్బ తగిలింది. దాంతో బాధను తట్టుకోలేక మైదానాన్ని వదిలి వెళ్లిన సాయి స్థానంలో దేవదూత్ పడిక్కల్ సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్‌గా ఆడారు. అయితే అప్పటి నుండి సాయి సుదర్శన్ గాయంపై అభిమానులు ఆందోళన చెందుతూనే ఉన్నారు. ఈ క్రమంలో సాయి సుదర్శన్ గాయం గురించి స్పందించిన బీసీసీఐ .."అతడి గాయం తీవ్రమైనది కాదు. ప్రస్తుతం బాగానే ఉన్నాడు. మా మెడికల్ టీమ్ అతడి ఆరోగ్య పరిస్థితిని నిత్యం పర్యవేక్షిస్తోంది. అవసరమైన చికిత్స అందిస్తున్నారు," అని ప్రకటనలో పేర్కొంది. ఈ టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో సాయి సుదర్శన్ 87 పరుగులు చేసి టీమిండియాకు మంచి ఆరంభాన్ని అందించాడు. అయితే, వైస్ కెప్టెన్ జోమెల్ వారికన్ వేసిన బంతికి బ్యాక్‌ఫుట్ షాట్ ప్రయత్నించి ఎల్బీడబ్ల్యూగా ఔటయ్యాడు. ఇదిలా ఉంటే, విండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో విండీస్ కష్టాల్లో పడినట్టు కనిపిస్తోంది. ప్రస్తుతానికి 9 వికెట్లు కోల్పోయి 225 పరుగులు చేసింది. భారత్ స్కోరు సమం చేయాలంటే ఇంకా 293 పరుగులు చేయాల్సి ఉంది.వెస్టిండీస్‌తో రెండో టెస్టులో భారత్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శిస్తుంది. పసలేని విండీస్ బౌలింగ్‌ను ఊచకోత కోస్తూ పరుగుల వరద పారించింది అచ్చొచ్చిన అరుణ్‌జైట్లీ స్టేడియంలో టీమ్‌ఇండియా బ్యాటర్లు యశస్వి జైస్వాల్(175), కెప్టెన్ శుభ్‌మన్ గిల్(196 బంతుల్లో 129 నాటౌట్, 16ఫోర్లు, 2సిక్సులు) సెంచరీలతో భారత్ భారీ స్కోరు అందుకుంది. ఇక బౌలింగ్‌లో బుమ్రా, సిరాజ్ అంతగా ప్రభావం చూపని వేళ స్పిన్ ద్వయం జడేజా, కుల్దీప్ యాదవ్‌తో విండీస్‌పై అటాకింగ్ చేశాడు. ఓ ఎండ్‌లో కుల్దీప్ కట్టడి చేస్తే..తన లెఫార్ట్ స్పిన్‌తో జడేజా విండీస్ పతనంలో కీలకమయ్యాడు.

# ఎంఎఫ్‌లకు తగ్గుతున్న గిరాకీ
## ఈక్విటీల్లోకి క్షీణిస్తున్న పెట్టుబడులు





ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ (ఎంఎఫ్) పెట్టుబడులు వరుసగా రెండో నెలా పడిపోయాయి. గత నెల సెప్టెంబర్‌లో రూ.30,421 కోట్లకే పరిమితమైనట్టు శుక్రవారం భారతీయ మ్యూచువల్ ఫండ్స్ అసోసియేషన్ (యాంఫీ) విడుదల చేసిన గణాంకాలు చెప్తున్నాయి. అంతకుముందు నెల ఆగస్టులో ఇవి రూ.33,430 కోట్లుగా ఉండగా.. 9 శాతం దిగజారినైట్టెంది. అయితే జూలైలో ఆల్‌టైమ్ హైని తాకుతూ రూ.42,703 కోట్లుగా ఉండటం గమనార్హం. కాగా, అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితులు, స్టాక్ మార్కెట్లలో నెలకొన్న తీవ్ర ఒడిదొడుకులు. ఇన్వెస్టర్లను ప్రభావితం చేస్తున్నాయన్న అంచనాలున్నాయి. అయినప్పటికీ ఈక్విటీ స్కీముల్లోకి మ్యూచువల్ ఫండ్స్ నుంచి పెట్టుబడులు రావడం వరుసగా ఇది 55వ నెల అని యాంఫీ తెలిపింది. అయితే సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్ (సిప్)కు ఆదరణ ఉందని, సెప్టెంబర్‌లో వీటి వాటా రూ.29,361 కోట్లని పేర్కొన్నది. ఆగస్టులో రూ.28,265 కోట్లేనని గుర్తుచేసింది.50%దాకా నష్టాలున్నా.మ్యూచువల్ ఫండ్స్ ఏ స్టాక్‌లోనైనా పెట్టుబడులు పెట్టాలనుకుంటే దాని గురించి విస్తృత పరిశోధనలు చేస్తాయి. అలాగే దీర్ఘకాలిక వృద్ధిపైనే దృష్టి పెడుతాయి. అయితే దాదాపు గడిచిన ఏడాది కాలంలో మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులు పెట్టిన సుమారు 40 షేర్లు మదుపరులకు నష్టాలనే పంచడం గమనార్హం. ఇందులో టాప్-10 షేర్లు తమ 52 వారాల గరిష్ఠ స్థాయిల నుంచి 40 నుంచి 51 శాతం విలువను కోల్పోయాయి. మిగతావి 25 శాతం వరకు నష్టాల్లో కూరుకుపోయాయి. నిజానికి నష్టాలు వాటిల్లుతున్నా నిరుడు సెప్టెంబర్ నుంచి ఈ ఏడాది జూన్ వరకు గమనిస్తే.. ప్రతీ త్రైమాసికంలో కొంతమేర ఈ షేర్లలో మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులు పెరుగుతూపోవడమే తప్ప తరిగిన సందర్భాలు లేకపోవడం విశేషం. ఇది లాభదాయకమేనా? అంటే.. కాలమే సమాధానం చెప్పాలి.

# నిన్ను సముద్రంలోకి నెట్టేశాం
## గిల్‌కు గంభీర్ హెచ్చరిక



భారత్ క్రికెట్‌లో శుభమన్ గిల్ శకం మొదలైంది. టెస్టులతో పాటు వన్డేల్లో కూడా గిల్ టీమిండియా సారథ్య బాధ్యతలు చేపట్టాడు. రోహిత్, కోహ్లీ రిటైర్మెంట్ తరువాత ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో కెప్టెన్‌గా గిల్ తొలిసారి తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నాడు. 25 ఏళ్ల వయసులో కెప్టెన్సీ బాధ్యతలు తీసుకున్న గిల్.. టీమిండియాకు అత్యంత పిన్న వయస్కుడైన సారథిగా నిలిచాడు. అయితే, కెప్టెన్సీ బాధ్యతలను గిల్‌కు అప్పగించడంపై హెడ్ కోచ్ గౌతం గంభీర్ తాజాగా స్పందించాడు. అతడికి ఇచ్చిన తొలి సందేశం ఏమిటో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు 'కెప్టెన్సీ చేపట్టిన అతడితో నేను చెప్పిన విషయాలు ఇప్పటికీ గుర్తున్నాయి. నేను ఒక విషయం అతడికి స్పష్టంగా చెప్పాను. మేం అతడిని సముద్రంలోకి నెట్టేశాము. అక్కడ నుంచి అతడికి రెండే మార్గాలు.. ఒకటి మునిగిపోవడం రెండవది ప్రపంచస్థాయి స్విమ్మర్‌గా బయటపడటం' అని గంభీర్ చెప్పాడు. ఇక ఇంగ్లండ్ టెస్టులో గిల్ బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించాడు. ఐదు టెస్టుల్లో 754 పరుగులు చేశాడు. ఒక్క టెస్టు సిరీస్‌లో ఈ స్థాయి పరుగులు చేసిన తొలి భారత కెప్టెన్‌గా నిలిచాడు. అంత ఒత్తిడిలో కూడా రాణించినందుకు గిల్‌పై గంభీర్ ప్రశంసల వర్షం కురిపించారు.'నా దృష్టిలో 750 పరుగులు సాధించడం అంత ముఖ్యం కాదు. ఇంగ్లండ్ టెస్టులో కాకపోతే మరో టెస్టులో అతడు ఈ స్థాయిలో పరుగులు చేసుండేవాడు. అందులో నాకెలాంటి డౌట్ లేదు. అయితే ఓ 25 ఏళ్ల యువకుడు, యువ సభ్యులు ఉన్న జట్టును నడిపించిన తీరు, తనని తాను సంభాళించుకున్న వైనం, నాయకత్వ పటిమ, ఒత్తిడులను తట్టుకున్న తీరే నాకు ముఖ్యం. నాయకత్వ బాధ్యతలు నిర్వహించడం కంటే కఠిన పరీక్ష మరొకటి ఉండదు' అని గంభీర్ అన్నాడు. త్వరలో జరగనున్న ఆస్ట్రేలియా వన్డే టూర్‌కు కూడా గిల్ కెప్టెన్‌గా ఎంపికైన విషయం తెలిసిందే. దీంతో గిల్‌పై భారీ అంచనాలే ఉన్నాయి.

# బంపర్ ఆఫర్ అంటే ఇదీ రూ.33వేల ఫోన్
## రూ.17వేలకే ఫ్లిప్‌కార్ట్‌లో అదిరే డిస్కౌంట్స్




పండుగ సీజన్ షురూ అయింది.. దీపావళి సందర్భంగా ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ తన యూజర్ల కోసం అదిరిపోయే ఆఫర్లతో ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా వివిధ బ్రాండ్‌ల ప్రీమియం, మిడ్-రేంజ్ స్మార్ట్‌ఫోన్‌లపై ఫ్లిప్‌కార్ట్ బిగ్ దీపావళి సేల్ ద్వారా కళ్లు చెదిరే డిస్కౌంట్‌లను అందిస్తుంది. ఇందులో శామ్‌సంగ్, మోటోరొలా, పోకో, సీఎంఎఫ్ వంటి ప్రముఖ బ్రాండ్‌ల ఫోన్‌లు భారీ తగ్గింపులతో లభిస్తున్నాయి. కొత్త ఫోన్ కొనాలనుకునే వారికి ఇది మంచి సమయం అని చెప్పొచ్చు.ఈ సేల్‌లో అత్యంత ఆకర్షణీయమైన డీల్స్‌లో కొన్ని మిడ్-రేంజ్ బడ్జెట్ ఫోన్‌లపై లభిస్తున్నాయి. శామ్‌సంగ్ గెలాక్సీ %ూ35 5+% ఫోన్ 6.6 ఇంచెస్ అమోల్డ్ డిస్‌ప్లే 120%ఎ౬% రిఫ్రెష్ రేట్‌తో, 50%వీూ% ప్రైమరీ కెమెరా, 5000 బ్యాటరీని కలిగి ఉంది. ఈ ఫోన్ ధర రూ.33,999. కానీ దీపావళి సేల్‌లో కేవలం రూ.17,999కే లభిస్తోంది. ఈ సేల్‌లో అత్యంత ఆకర్షణీయమైన డీల్స్‌లో కొన్ని మిడ్-రేంజ్ బడ్జెట్ ఫోన్‌లపై లభిస్తున్నాయి. శామ్‌సంగ్ గెలాక్సీ 35 5+% ఫోన్ 6.6 ఇంచెస్ అమోల్డ్ డిస్‌ప్లే 120%ఎ౬% రిఫ్రెష్ రేట్‌తో, 50%వీూ% ప్రైమరీ కెమెరా, 5000%పూౌష్ట్ర% బ్యాటరీని కలిగి ఉంది. ఈ ఫోన్ ధర రూ.33,999. కానీ దీపావళి సేల్‌లో కేవలం రూ.17,999కే లభిస్తోంది.మోటరోలా ఎడ్జ్ 60 ఫ్యూజన్ 5%+% ఫోన్ 6.67ఇంచెస్ %జూూజుణ% క్వాడ్-కర్వ్డ్ డిస్ప్లే, డైమెన్సిటీ 7400 5 ప్రాసెసర్‌తో అందుబాటులో ఉంది. 50%వీూ% ప్రైమరీ సెన్సార్, 13 అల్ట్రా-వైడ్/మాక్రో సెన్సార్ ఉన్నాయి.ఈ ఫోన్ అసలు ధర రూ.25,999 నుంచి 20,999కి తగ్గింది.మోటరోలా ఎడ్జ్ 60 ఫ్యూజన్ 5 ఫోన్ 6.67ఇంచెస్ క్వాడ్-కర్వ్డ్ డిస్ప్లే, డైమెన్సిటీ 7400 5ప్రాసెసర్‌తో అందుబాటులో ఉంది. % ప్రైమరీ సెన్సార్, 13%వీూ% అల్ట్రా-వైడ్/మాక్రో సెన్సార్ ఉన్నాయి.ఈ ఫోన్ అసలు ధర రూ.25,999 నుంచి 20,999కి తగ్గింది.శామ్‌సంగ్ గెలాక్సీ ఎస్24 5+ డిస్‌ప్లే, శక్తివంతమైన స్నాప్‌డ్రాగన్ 8 %+వఅ% 3 ప్రాసెసర్, 8%+దీ =ూవీ - 12% స్టోరేజ్‌తో ఈ ఫోన్ అందుబాటులోకి వచ్చింది. ఈ ప్రీమియం ఫోన్ 50%వీూ ం 12వీూ% బ్యాక్ కెమెరా సెటప్‌ను కలిగి ఉంది. ఇప్పుడిది ఏకంగా 46శాతం తగ్గింపుతో కేవలం రూ.39,999 కే అందుబాటులో ఉంది. శామ్‌సంగ్ గెలాక్సీ ఎస్24 : ఫుల్ డిస్‌ప్లే, శక్తివంతమైన స్నాప్‌డ్రాగన్ 8 %+వఅ% 3 ప్రాసెసర్, 8%+దీ =ూవీ - 128+ స్టోరేజ్‌తో ఈ ఫోన్ అందుబాటులోకి వచ్చింది. ఈ ప్రీమియం ఫోన్ 50%వీూ ం 12వీూ% బ్యాక్ కెమెరా సెటప్‌ను కలిగి ఉంది. ఇప్పుడిది ఏకంగా 46శాతం తగ్గింపుతో కేవలం రూ.39,999 కే అందుబాటులో ఉంది.శామ్‌సంగ్ గెలాక్సీ 5+%: 6.7-ఇంచెస్ డైనమిక్ అమోల్డ్ 2%శ% డిస్‌ప్లే, 120%ఎ౬% రిఫ్రెష్ రేట్‌తో వస్తున్న ఈ ఫోన్ %జుఇఎఅశీం 2400వ% ప్రాసెసర్‌తో పనిచేస్తుంది. 50%వీూ% ప్రైమరీ కెమెరా, %ఖ్రా%68 రేటింగ్ వంటి ఫీచర్లు ఉన్న ఈ మోడల్ 48శాతం తగ్గింపుతో సేల్‌లో అందుబాటులో ఉంది. దీనిని రూ.30,999కే మీ సొంతం చేసుకోవచ్చు.శామ్‌సంగ్ గెలాక్సీ 5+%: 6.7-ఇంచెస్ డైనమిక్ అమోల్డ్ 2%శ% డిస్‌ప్లే, 120%ఎ౬% రిఫ్రెష్ రేట్‌తో వస్తున్న ఈ ఫోన్ %జుఇఎఅశీం 2400వ ప్రాసెసర్‌తో పనిచేస్తుంది. 50%వీూ% ప్రైమరీ కెమెరా, 8 రేటింగ్ వంటి ఫీచర్లు ఉన్న ఈ మోడల్ 48శాతం తగ్గింపుతో సేల్‌లో అందుబాటులో ఉంది. దీనిని రూ.30,999కే మీ సొంతం చేసుకోవచ్చుపోకో ఎఫ్7 5: స్నాప్‌డ్రాగన్ 8ఎస్ జెన్ 4 ప్రాసెసర్, 12%+దీ% ర్యామ్, 256 స్టోరేజ్‌తో అత్యంత శక్తివంతమైన ఈ ఫోన్ 755 బ్యాటరీతో వస్తుంది. అసలు ధర రూ.35,999 కాగా ఈ సేల్‌లో రూ.30,999కే అందుబాటులో ఉంది.పోకో ఎఫ్7 స్నాప్‌డ్రాగన్ 8ఎస్ జెన్ 4 ప్రాసెసర్, 12ర్యామ్, 256స్టోరేజ్‌తో అత్యంత శక్తివంతమైన ఈ ఫోన్ 7550%పూౌష్ట్ర% బ్యాటరీతో వస్తుంది. అసలు ధర రూ.35,999 కాగా ఈ సేల్‌లో రూ.30,999కే అందుబాటులో ఉంది.నథింగ్ ఫోన్ 2 ప్రో: డైమెన్సిటీ 7300 %ూతీశీ 5+% ప్రాసెసర్, 8%+దీ% ర్యామ్, 256%+దీ% స్టోరేజ్, 50%వీూ ం 50వీూ% ట్రిపుల్ కెమెరాతో పాటు 5000%పూౌష్ట్ర% బ్యాటరీని కలిగి ఉంది. ఈ మోడల్ అసలు ధర రూ.24,999 కాగా సేల్ ధర రూ.16,999గా ఉంది.నథింగ్ ఫోన్ 2 ప్రో: డైమెన్సిటీ 7300 5+% ప్రాసెసర్, 8%+దీ% ర్యామ్, 256%+దీ% స్టోరేజ్, 50%వీూ ం 50ట్రిపుల్ కెమెరాతో పాటు 5000 బ్యాటరీని కలిగి ఉంది. ఈ మోడల్ అసలు ధర రూ.24,999 కాగా సేల్ ధర రూ.16,999గా ఉంది.

# చరిత్ర సృష్టించిన భారత్



భారత్, వెస్టిండీస్ మధ్య ఢిల్లీ వేదికగా రెండో టెస్టు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ తో టెస్ట్ క్రికెట్ లో టీమిండియా చరిత్ర సృష్టించింది. అంతేకాక 65 ఏళ్ల తర్వాత తొలిసారి వెస్టిండిస్ పై వరుసగా ఐదు వికెట్లకు 50ం భాగస్వామ్యాలను నెలకొల్పిన జట్టుగా భారత్ అరుదైన రికార్డును క్రియేట్ చేసింది.టెస్ట్ క్రికెట్‌లో టీమిండియా చరిత్రసృష్టించింది. 65 ఏళ్ల తర్వాత వెస్టిండీస్‌పై వరుసగా ఐదు వికెట్లకు 50 ప్లస్ భాగస్వామ్యాలను నమోదు చేసిన జట్టుగా భారత్ అరుదైన రికార్డ్ నమోదు చేసింది. విండీస్ తో జరుగుతున్న ఈ టెస్టు మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా టాప్-5 బ్యాటర్లు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్, నితీష్ కుమార్ రెడ్డి, ధృవ్ జురెల్ వరుసగా ఐదు వికెట్లకు 50 ప్లస్ పరుగుల పార్ట్‌నర్‌షిప్స్ అందించారు.మొదటి వికెట్‌కు రాహుల్-జైస్వాల్ 58, రెండో వికెట్‌కు జైస్వాల్-సాయి సుదర్శన్ 193, మూడో వికెట్‌కు జైస్వాల్-శుభ్‌మన్ గిల్ 69, నాలుగో వికెట్‌కు గిల్-నితీష్ కుమార్ రెడ్డి 91, ఐదో వికెట్‌కు శుభ్‌మన్ గిల్- జురెల్ 102 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. 1960 తర్వాత కరేబియన్ జట్టుపై ఒక టీమ్ వరుసగా ఐదు వికెట్లకు 50 ప్లస్ రన్స్ భాగస్వామ్యం నమోదవ్వడం ఇదే తొలిసారి. గతంలో ఈ రికార్డ్‌ను వెస్టిండీస్‌పై ఆస్ట్రేలియా నమోదు చేసింది. 1960లో బ్రిస్బేన్ వేదికగా జరిగిన గబ్బా టెస్ట్‌లో ఆసీస్ ఈ ఫీట్ సాధించింది.93 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో టీమిండియా ఈ ఫీట్ సాధించడం మూడో సారి. 1993లో తొలిసారి ఇంగ్లాండ్ పై ముంబై వేదికగా వరుసగా 5 వికెట్లకు 50 ప్లస్ రన్స్ భాగస్వామ్యాలను భారత్ నమోదు చేసింది. అనంతరం 2023లో ఆస్ట్రేలియాపై అహ్మదాబాద్ వేదికగా రెండో సారి ఈ ఫీట్ ను భారత్ అందుకుంది. తాజాగా విండీస్ పై ముచ్చటగా మూడోసారి ఈ ఫీట్ టీమిండియా అందుకుంది.

# శ్రీలంకపై ఇంగ్లండ్ ఘన విజయం



కొలంబో: మహిళల వన్డే ప్రపంచకప్‌లో ఇంగ్లండ్ వరుస విజయాలతో దుమ్మురేపుతున్నది. శనివారం శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 89 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఇంగ్లండ్ నిర్దేశించిన 254 పరుగుల లక్ష్యఛేదనలో లంక 45.4 ఓవర్లలో 164 పరుగులకు కుప్పకూలింది. సోఫీ ఎకల్‌స్టోన్(4/17) ధాటికి లంక బ్యాటర్లు క్రీజులో నిలదొక్కుకోలేకపోయారు.ఓపెనర్ హసిని పెరెరా(35), హర్షిత సమరవిక్రమ(33) మినహా అందరూ ఘోరంగా విఫలమయ్యారు. తొలుత కెప్టెన్ నాట్‌సీవర్(117 బంతుల్లో 117, 9ఫోర్లు, 2సిక్సులు) సూపర్ సెంచరీతో ఇంగ్లండ్ 50 ఓవర్లలో 253/9 స్కోరు చేసింది. 109 పరుగులకే అమీ జోన్స్(11), బూమౌంట్(32), హీథర్ నైట్(29) స్వల్ప స్కోర్లకే వెనుదిరుగగా, నాట్ సీవర్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో కదంతొక్కింది.

# లక్ష రూపాయల స్టాక్ ఐదేళ్లలో
## రూ.1.84 కోట్లుగా మార్చింది



ఈ రోజుల్లో స్టాక్ మార్కెట్ బూమ్‌ను ఎదుర్కొంటోంది. అంటే చాలా కంపెనీల షేర్లు పెరుగుతున్నాయి. అలాగే పెట్టుబడిదారులు సంపదను సంపాదిస్తున్నారు. కానీ ఈ బూమ్ మధ్య ఒక చిన్న కంపెనీ షేర్లు మిమ్మల్ని ఆశ్చర్యపరిచే సంచలనాన్ని సృష్టించాయి. ఆ కంపెనీ పేరు ఇండో థాయ్ సెక్యూరిటీస్ లిమిటెడ్. ఒకప్పుడు 2 రూపాయల కంటే తక్కువ ధర పలికిన ఈ కంపెనీ షేర్లు ఇప్పుడు పెట్టుబడిదారులను లక్షాధికారులుగా మార్చాయి. దీని స్టాక్ చూపరులు కూడా ఆశ్చర్యపోయేంత లాభాలను ఆర్జించింది.ఒక నెలలో డబ్బు దాదాపు రెట్టింపు అవుతుంది:ముందుగా ఇటీవలి పరిస్థితి గురించి పరిశీలిస్తే.. గత నెలలోనే ఈ స్టాక్ 90% కంటే ఎక్కువ పెరిగింది. ఒక విధంగా చెప్పాలంటే ఎవరైనా ఒక నెల క్రితం రూ.100,000 పెట్టుబడి పెట్టి ఉంటే వారి ఖాతాలో ఈరోజు రూ.190,000 ఉంటుంది. దీని అర్థం కేవలం ఒక నెలలోనే రూ.90,000 ప్రత్యక్ష లాభం. గత సోమవారం కూడా ఇది 3.31% లాభపడి రూ.315ను అధిగమించింది.ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 212 కి.మీ.. ధర ఎంతంటేఒక సంవత్సరం అంచనాలను పరిశీలిస్తే ఈ స్టాక్ అద్భుతంగా పనిచేసింది. ఇది కేవలం ఒక సంవత్సరంలోనే పెట్టుబడిదారుల రాబడిని దాదాపు నాలుగు రెట్లు పెంచింది. అంటే ఒక సంవత్సరం క్రితం రూ.1 లక్ష పెట్టుబడి పెట్టిన వ్యక్తి ఇప్పుడు దాదాపు రూ.4 లక్షలు సంపాదించాడు. ఇది చాలా అద్భుతమైన లాభం. ప్రజలు ఇప్పటికే ఈ స్టాక్ గురించి మాట్లాడుతున్నారు. గత సోమవారం ఇది రూ.317 ఆల్ టైమ్ గరిష్ట స్థాయిని కూడా తాకింది. దీని జోరు ఇంకా ఆగలేదని సూచిస్తుంది.ఐదు సంవత్సరాలు వెనక్కి తిరిగి చూసుకుంటే ఈ స్టాక్ నిజమైన విలువ స్పష్టమవుతుంది. నమ్మడం కష్టం. కానీ ఈ స్టాక్ ఐదు సంవత్సరాలలో 18,300% కంటే ఎక్కువ రాబడిని ఇచ్చింది. ఐదు సంవత్సరాల క్రితం ఈ స్టాక్ విలువ కేవలం రూ.1.71, అంటే.2 కంటే తక్కువ. ఈ రోజు మీరు కేవలం ఒక క్యాండీ కూడా పొందలేని ధర. నేడు దాని ధర రూ.315 కంటే ఎక్కువ. ఆ సమయంలో ఈ స్టాక్‌లో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టడానికి ధైర్యం చేసిన ఎవరైనా తమ డబ్బు రూ.18.4 మిలియన్లకు పైగా పెరగడం చూసి ఉండేవారని ఊహించుకోండి. కేవలం రూ.1 లక్ష పెట్టుబడి ఐదు సంవత్సరాలలో రూ.18.3 మిలియన్లకు పైగా లాభాన్ని ఆర్జించింది. ఆ సమయంలో ఈ చౌకైన స్టాక్‌ను కొనుగోలు చేసి ఓపికగా ఉన్న హాయిగా కూర్చుని కోట్లను కలిగి ఉన్నారు.


మల్కాజిగిరి
Volume : 1
Issue No : 98

సోమవారం,
అక్టోబర్ 13, 2025

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY




# పుష్ప 2 క్రేజ్ రూ.175 కోట్ల రెమ్యునరేషన్‌తో ఇండియా టాప్ స్టార్‌గా అల్లు అర్జున్!



ఇండియన్ బాక్సాఫీస్‌ను కుదిపేసిన పుష్ప 2 ఓపెనింగ్స్ నుంచే రికార్డుల వర్షం కురిపించింది. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ మొదటి రోజే రూ.290 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి సెన్సేషన్ క్రియేట్ చేసింది. పుష్ప 2 మొత్తం వసూళ్లు రూ.1800 కోట్లు దాటి, ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక అత్యంత పెద్ద హిట్‌గా నిలిచింది. ఈ ఘన విజయంతో అల్లు అర్జున్ రేంజ్ అంతర్జాతీయ స్థాయికి ఎదిగింది. "పుష్ప అంటే నేషనల్ అనుకుంటివా? ఇంటర్నేషనల్!" అన్న డైలాగ్ నిజంగా అల్లు అర్జున్ కెరీర్‌కు కూడా సరిపోతుంది.ఇప్పుడిప్పుడే గ్లోబల్ ఫాలోయింగ్ కూడా సంపాదించుకుంటున్న ఐకాన్ స్టార్‌కి మేకర్స్ నుంచి భారీ డిమాండ్ ఉంది. ఆయనతో సినిమాలు చేసేందుకు పోటీ పడుతున్నారు. అయితే ఇప్పటికే పుష్ప 2 విజయంతో టాప్ లెవల్‌కి ఎక్కిన బన్నీ, తాజాగా రికార్డ్ రెమ్యునరేషన్‌తో వార్తల్లోకి ఎంటర్ అయ్యాడు. బాలీవుడ్ మీడియాలో వచ్చిన వార్తల ప్రకారం, అల్లు అర్జున్ తమిళ డైరెక్టర్ అట్లీతో చేస్తున్న భారీ బడ్జెట్ సినిమాకి అక్షరాలా రూ.175 కోట్లు రెమ్యునరేషన్‌గా తీసుకుంటున్నాడు. ఇది ఇప్పటివరకు ఇండియన్ హీరోకి లభించిన అత్యధిక పారితోషికం. ఈ రికార్డ్ గతంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ పేరుపైన ఉండగా, ఆయనకు కొన్ని సినిమాలకు రూ. 150 కోట్లు రెమ్యునరేషన్‌గా ఇచ్చారు. ఇప్పుడు ఆ మార్క్‌ను బ్రేక్ చేసి, అల్లు అర్జున్ టాప్ స్పాట్‌ను ఆక్రమించాడు.ఈ వార్త తెలిసిన బన్నీ అభిమానులు ఉత్సాహంలో మునిగి తేలుతున్నారు. "ఇది కేవలం ఆరంభం మాత్రమే, రాబోయే సినిమాతో బన్నీ హాలీవుడ్ రేంజ్‌కి వెళ్తా డు" అంటూ కామెంట్లు చేస్తున్నారు. అట్లీ డైరెక్షన్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఒక సౌత్ హీరో, తానెంత టాలెంటెడ్ అనే విషయాన్ని పుష్ప 2తో దేశవ్యాప్తంగా నిరూపించుకున్నాడు. ఇప్పుడు దేశంలోని అత్యధిక రెమ్యునరేషన్ పొందే హీరోగా నిలిచిన బన్నీ పేరు ఇండియన్ సినిమా పటములో పెద్ద పెద్ద అక్షరాలతో చెక్కబడిందనే చెప్పాలి. "తగ్గేదేలే" అన్నది ఇప్పుడిక మాట కాదు. మార్కెట్ స్టేట్‌మెంట్ అని నెటిజన్లు తెగ కామెంట్లు పెడుతున్నారు.

# పవన్ కళ్యాణ్ 'ఓజీ' వసూళ్ల వీరంగం



పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజీ' చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. 17 రోజుల ప్రదర్శనను పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ కలెక్షన్లను రాబడుతోంది. అయితే అన్ని ప్రాంతాల్లో హిట్ టాక్‌తో రన్ అవుతున్న ఈ మూవీ కొన్ని చోట్ల మాత్రం అంత వసూళ్లని రాబట్టలేకపోయింది. 'ఓజీ' 17 వ రోజు రూ.1.25 కోట్లు వసూలు చేసింది. ఇప్పటివరకు ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ. 315 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్టు ట్రేడ్ వర్గాల అంచనా. థియేట్రికల్ షేర్ సుమారుగా రూ.180 కోట్లు దాటినట్టు సమాచారం.బిజినెస్ లెక్కలు చూస్తే. ప్రీరిలీజ్ థియేట్రికల్ బిజినెస్ 175 కోట్లునైజాం 54 కోట్లుసీడెడ్ 22 కోట్లుఆంధ్ర (వేర్వేరు జిల్లాలు కలిపి) 70 కోట్లకి పైగాఓవర్సీస్ 17.5 కోట్లునాన్ థియేట్రికల్ (ం ఆడియో) 99 కోట్లు81 కోట్లు, ఆడియో ?18 కోట్లుదీంతో విడుదలకు ముందే ఈ సినిమా దాదాపు ?272 కోట్ల బిజినెస్ చేసింది. బడ్జెట్ రూ.250 కోట్లు కాగా, నిర్మాత దానయ్య ఈ సినిమాతో భారీ లాభాలు అందుకున్నట్టు టాక్. అయితే అన్ని మార్కెట్లలో బ్రేక్‌ఈవెన్ సాధించిన ఈ చిత్రం, నైజాంలో మంచి లాభాలు రాబట్టగా, ఓవర్సీస్‌లో కూడా ప్రాఫిట్‌లో ఉంది. అయితే ఆశ్చర్యకరంగా సీడెడ్ (రాయలసీమ)లో మాత్రం సినిమా బ్రేక్ ఈవెన్‌కు చేరలేదట. అక్కడ రూ.22 కోట్లకు బిజినెస్ జరిగినప్పటికీ, రూ.2-3 కోట్లు నష్టాల్లో ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇది ఫ్యాన్స్‌ను కొద్దిగా నిరాశపరిచిన అంశంగా మారింది.సుజీత్ దర్శకత్వం వహించిన ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామాలో పవన్ సరసన ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటించారు. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మి విలన్‌గా తెలుగులోకి పరిచయం అయ్యాడు. తమన్ అందించిన సంగీతం, సుజీత్ టేకింగ్, పవన్ పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్ ఈ సినిమాకు స్పెషల్ హైలైట్స్.ఈ ఏడాది తెలుగులో విడుదలైన సినిమాల్లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా 'ఓజీ' నిలిచింది. సంక్రాంతికి వచ్చిన బడా చిత్రాలని కూడా ఈ మూవీ వసూళ్ల పరంగా అధిగమించింది. వాస్తవానికి ప్రపంచ వ్యాప్తంగా ఓజీ బ్లాక్‌బస్టర్ . ఇండస్ట్రీ హిట్‌గా నిలిచిన ఈ చిత్రం తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా రాయలసీమలో నష్టాలు చవి చూసిందనే వార్తలు అభిమానులకు చిన్న బాధను మిగిల్చాయి. అయినా, మొత్తం మీద పవన్ కళ్యాణ్ మాస్ క్రేజ్‌కి మరోసారి నిదర్శనంగా నిలిచిన సినిమా 'ఓజీ' అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.

# అందాలతో రచ్చలేపుతున్న హీరోయిన్ అయినా పట్టించుకోని అదృష్టం




సినీరంగంలో హీరోయిన్ గా సక్సెస్ కావాలంటే అందం, ప్రతిభ మాత్రమే కాదు.. కాసింత అదృష్టం కూడా ఉండాలి. ఈ విషయంలో చాలా మంది తారలు వెనకబడి ఉంటారు. గ్లామర్ ఫోటోషూట్లతో నెట్టింట రచ్చ చేస్తున్నప్పటికీ ఆఫర్స్ మాత్రం అందుకోరు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ సైతం ఆ జాబితాలోకి చెందినవారే.ఐశ్వర్య మీనన్. తెలుగు ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేని పేరు. అందం, అభినయం కలగలసిన ఈ బ్యూటీకి ఇప్పుడు అంతగా అవకాశాలు రావడం లేదు. తెలుగులో నిఖిల్ సిద్ధార్థ్ నటించిన స్పై సినిమాతో అరంగేట్రం చేసింది. కానీ ఈ మూవీ నిరాశే మిగిల్చింది. ఐశ్వర్య మీనన్.. తెలుగు ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేని పేరు. అందం, అభినయం కలగలసిన ఈ బ్యూటీకి ఇప్పుడు అంతగా అవకాశాలు రావడం లేదు. తెలుగులో నిఖిల్ సిద్ధార్థ్ నటించిన స్పై సినిమాతో అరంగేట్రం చేసింది. కానీ ఈ మూవీ నిరాశే మిగిల్చింది.ఈ సినిమా అంతగా గుర్తింపు తెచ్చిపెట్టలేదు. తర్వాత కార్తికేయతో భజే వాయువేగం చిత్రంలో నటించింది. ఆ సినిమా సైతం అంతగా ఆకట్టుకోలేకపోయింది. వరుసగా రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద అంతగా రాణించలేదు. దీంతో ఈ బ్యూటీకి గుర్తింపు రాలేదు. ఈ సినిమా అంతగా గుర్తింపు తెచ్చిపెట్టలేదు. తర్వాత కార్తికేయతో భజే వాయువేగం చిత్రంలో నటించింది. ఆ సినిమా సైతం అంతగా ఆకట్టుకోలేకపోయింది. వరుసగా రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద అంతగా రాణించలేదు. దీంతో ఈ బ్యూటీకి గుర్తింపు రాలేదు.చాలా కాలంగా తెలుగు సినిమాలకు దూరంగా ఉంటున్న ఈ అమ్మడు.. ప్రస్తుతం సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తుంది. కానీ సోషల్ మీడియాలో మాత్రం అందం, గ్లామర్ ఫోటోషూట్లతో రచ్చ చేస్తుంది. అటు ట్రెడిషనల్.. ఇటు గ్లామర్ లుక్స్ లో నెటిజన్లను కట్టిపడేస్తుంది ఈ వయ్యారి. చాలా కాలంగా తెలుగు సినిమాలకు దూరంగా ఉంటున్న ఈ అమ్మడు.. ప్రస్తుతం సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తుంది. కానీ సోషల్ మీడియాలో మాత్రం అందం, గ్లామర్ ఫోటోషూట్లతో రచ్చ చేస్తుంది. అటు ట్రెడిషనల్.. ఇటు గ్లామర్ లుక్స్ లో నెటిజన్లను కట్టిపడేస్తుంది ఈ వయ్యారి.తాజాగా ఐశ్వర్య షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు నెట్టింట తెగ వైరలవుతున్నాయి. మోడ్రన్ లుక్స్ లో మరింత అందంగా మెరిసిపోతుంది ఐశ్వర్య. ఈ అమ్మడు తమిళం, మలయాళం చిత్రాల్లో నటించింది. ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ పూర్తి చేసి మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. తాజాగా ఐశ్వర్య షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు నెట్టింట తెగ వైరలవుతున్నాయి. మోడ్రన్ లుక్స్ లో మరింత అందంగా మెరిసిపోతుంది ఐశ్వర్య. ఈ అమ్మడు తమిళం, మలయాళం చిత్రాల్లో నటించింది. ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ పూర్తి చేసి మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది.తమిళనాడులోని ఈరోడ్ ప్రాంతంలో జన్మించిన ఐశ్వర్య. కాదలిల్ సోదప్పువదు ఎప్పడి సినిమాతో కథానాయికగా తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత దశావళ సినిమాతో కన్నడ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ బ్యూటీకి అదృష్టం మాత్రం కలిసిరావడం లేదు. తమిళనాడులోని ఈరోడ్ ప్రాంతంలో జన్మించిన ఐశ్వర్య.. కాదలిల్ సోదప్పువదు ఎప్పడి సినిమాతో కథానాయికగా తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత దశావళ సినిమాతో కన్నడ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ బ్యూటీకి అదృష్టం మాత్రం కలిసిరావడం లేదు.

# తల్లైనా తగ్గని వయ్యారం అదరగొట్టిన అందాల అమలాపాల్



అమలా పాల్ ప్రస్తుతం సినిమాల స్పీడ్ తగ్గించింది. ఈ అమ్మడు ఎక్కువగా తమిళం, మలయాళం, తెలుగు సినిమాలతో పాటు కొన్ని హిందీ చిత్రాల్లోనూ నటిస్తుంది. ఈ ముద్దుగుమ్మ 1991 అక్టోబర్ 26న కేరళలోని ఎర్నాకుళంలో మలయాళ క్రైస్తవ కుటుంబంలో జన్మించింది. అమలాపాల్ అసలు పేరు అనఖ.అమలా పాల్ ప్రస్తుతం సినిమాల స్పీడ్ తగ్గించింది. ఈ అమ్మడు ఎక్కువగా తమిళం, మలయాళం, తెలుగు సినిమాలతో పాటు కొన్ని హిందీ చిత్రాల్లోనూ నటిస్తుంది. ఈ ముద్దుగుమ్మ 1991 అక్టోబర్ 26న కేరళలోని ఎర్నాకుళంలో మలయాళ క్రైస్తవ కుటుంబంలో జన్మించింది. అమలాపాల్ అసలు పేరు అనఖ.అమలా పాల్ ప్రస్తుతం సినిమాల స్పీడ్ తగ్గించింది. ఈ అమ్మడు ఎక్కువగా తమిళం, మలయాళం, తెలుగు సినిమాలతో పాటు కొన్ని హిందీ చిత్రాల్లోనూ నటిస్తుంది. ఈ ముద్దుగుమ్మ 1991 అక్టోబర్ 26న కేరళలోని ఎర్నాకుళంలో మలయాళ క్రైస్తవ కుటుంబంలో జన్మించింది. అమలాపాల్ అసలు పేరు అనఖ.అమలా పాల్ 2009లో మలయాళ చిత్రం నీలతామరతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. తర్వాత తమిళ చిత్రం మైనా (2010) ఆమెకు తమిళనాడు రాష్ట్ర అవార్డును తెచ్చిపెట్టింది. తెలుగులో బెజవాడ (2011)తో ఎంట్రీ ఇచ్చింది అమలాపాల్.అమలా పాల్ 2009లో మలయాళ చిత్రం నీలతామరతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. తర్వాత తమిళ చిత్రం మైనా (2010) ఆమెకు తమిళనాడు రాష్ట్ర అవార్డును తెచ్చిపెట్టింది. తెలుగులో బెజవాడ (2011)తో ఎంట్రీ ఇచ్చింది అమలాపాల్.ఇద్దరమ్మాయిలతో, నాయక్, వంటి చిత్రాలతో ప్రేక్షకులను అలరించింది. ఈ ముద్దుగుమ్మ రన్ బేబీ రన్ (2012), ఒరు ఇండియన్ ప్రణయకథ (2013) చిత్రాలకు %హా××హీూ% అవార్డులు, మిలి (2015)కి ఫిల్మ్‌ఫేర్ క్రిటిక్స్ అవార్డు అందుకుంది.ఇద్దరమ్మాయిలతో, నాయక్, వంటి చిత్రాలతో ప్రేక్షకులను అలరించింది. ఈ ముద్దుగుమ్మ రన్ బేబీ రన్ (2012), ఒరు ఇండియన్ ప్రణయకథ (2013) చిత్రాలకు %హా××హీూ% అవార్డులు, మిలి (2015)కి ఫిల్మ్‌ఫేర్ క్రిటిక్స్ అవార్డు అందుకుంది.ఇటీవల ది గోట్ లైఫ్ (2024)లో పృథ్వీరాజ్ సుకుమారన్ సరసన నటించి మంచి పేరు తెచ్చుకుంది. ఇక అమల పాల్ 2014లో దర్శకుడు ఏ.ఎల్. విజయ్‌ను వివాహం చేసుకుని, 2017లో విడాకులు తీసుకుంది. 2023 నవంబర్‌లో జగత్ దేశాయ్‌ను వివాహం చేసుకుంది.ఇటీవల ది గోట్ లైఫ్ (2024)లో పృథ్వీరాజ్ సుకుమారన్ సరసన నటించి మంచి పేరు తెచ్చుకుంది. ఇక అమల పాల్ 2014లో దర్శకుడు ఏ.ఎల్. విజయ్‌ను వివాహం చేసుకుని, 2017లో విడాకులు తీసుకుంది. 2023 నవంబర్‌లో జగత్ దేశాయ్‌ను వివాహం చేసుకుంది.అమలా పాల్ సోషల్ మీడియాలో చురుకుగా ఉంటూ అభిమానులతో తన వ్యక్తిగత, వృత్తి జీవిత విశేషాలను పంచుకుంటుంది. 2024 అక్టోబర్‌లో తన 33వ పుట్టినరోజును బాలిలో జరుపుకుంది. ఆమె గ్లామర్, బోల్డ్ లుక్‌లతో నెటిజన్లను ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం తల్లిగా, భార్యగా తన జీవితాన్ని ఆస్వాదిస్తూ సినిమాలకు తాత్కాలిక విరామం ఇచ్చిందిఅమలా పాల్ సోషల్ మీడియాలో చురుకుగా ఉంటూ అభిమానులతో తన వ్యక్తిగత, వృత్తి జీవిత విశేషాలను పంచుకుంటుంది. 2024 అక్టోబర్‌లో తన 33వ పుట్టినరోజును బాలిలో జరుపుకుంది. ఆమె గ్లామర్, బోల్డ్ లుక్‌లతో నెటిజన్లను ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం తల్లిగా, భార్యగా తన జీవితాన్ని ఆస్వాదిస్తూ సినిమాలకు తాత్కాలిక విరామం ఇచ్చింది.

# హెల్మెట్ ధరించండి జాగ్రత్తగా డ్రైవింగ్ చేయండి



సుప్రిమ్ హీరో సాయి దుర్గ తేజ్ తాజాగా హైదరాబాద్‌లో జరిగిన ది ఫాస్ట్ %ు% క్యూరియస్ %-% ఆటో ఎక్స్పో 2015 లో పాల్గొన్నారు. ఈ ఈవెంట్‌లో అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. సవాళ్లు ఎదురైతే మధ్యలోనే చేస్తున్న పనిని వదిలేయొద్దని, పట్టువదలకుండా ప్రయత్నిస్తూనే ఉండాలని సాయి దుర్గ తేజ్ అన్నారు. ఇంకా ఆయన ఈ కార్యక్రమంలో ఏం మాట్లాడరంటే.. 'నేను నా ప్రొఫైల్ పట్టుకుని ఎన్నో ఆఫీస్‌లకు తిరిగాను. నా ఫోటోల్ని పల్లీలు, బఠానీలు తినడానికి వాడేవారు. అలా ఆఫీస్‌ల చుట్టూ తిరుగుత౼ున్న టైంలో ఓ సారి మంచు మనోజ్ గారి ఆఫీస్‌లో వైవీఎస్ చౌదరీ గారు చూశారు. అలా 'రేయ్' చిత్రం ప్రారంభమైంది. కానీ ఆ మూవీ షూటింగ్ టైంలో చాలా ఆర్థిక సమస్యలు వచ్చాయి. అయినా సరే పట్టువదలకుండా ప్రయత్నించాను. 2012లో ఓ సినిమా చేస్తున్న టైంలోనే ఓ ప్రముఖ నటులు చనిపోయారు. మళ్లీ 2013లో జగపతి బాబు గారితో రీ షూట్ చేశాం. పొలిటికల్ రీజన్స్ వల్ల ఆ సినిమా కూడా ఆలస్యమైంది. అలా ఎన్ని సమస్యలు వచ్చినా కూడా నా కలల్ని మాత్రం వదిలి పెట్టలేదు.నాకు పవన్ కళ్యాణ్ గారు ఓ గురువులాంటి వారు.. చిన్నప్పటి నుంచి నన్ను గైడ్ చేస్తూనే ఉన్నారు.. ప్రతీ విషయంలో నన్ను ఎంకరేజ్ చేస్తుంటారు.. యాక్టింగ్ ట్రైనింగ్, జిమ్నాస్టిక్, డ్యాన్స్, కిక్ బాక్సింగ్ ఇలా అన్నింట్లోనూ నన్ను గైడ్ చేశారు. కాలేజ్‌లో ఉండే ఫేవరేట్ టీచర్‌లా నాకు పవన్ కళ్యాణ్ గారు ఎప్పుడూ సపోర్ట్ చేస్తుంటారు.నేను ప్రతీ సిట్యువేషన్‌ను లైటర్ వేలోనే తీసుకుంటాను. ఏదీ కూడా సీరియస్‌గా తీసుకోను. ఎంత బ్యాడ్ జరిగినా కూడా నవ్వుతూ ఆ సిట్యువేషన్‌ను దాటేస్తుంటాను. నేను హాస్పిటల్ ఉన్న తరువాత బయటకు వచ్చాను. అందరూ అడుగుతూ ఉంటే.. కోమాలో ఉన్నాను అని చెప్పలేదు.. హాస్పిటల్‌కు అలా చిల్ అవ్వడానికి వెళ్లాను అని చెప్పాను. అందరూ హెల్మెట్ ధరించండి. వేగంగా వెళ్లకండి. జాగ్రత్తగా డ్రైవింగ్ చేయండి. యాక్సిడెంట్ తరువాత నాకు చాలా సమస్యలు వచ్చాయి. మాటలు కూడా సరిగ్గా వచ్చేవి కావు. నేను ఎన్నో పుస్తకాలు చదివే వాడిని.. ఎంతో వ్యాయామం చేసేవాడిని.నాకు 'రిపబ్లిక్' చాలా ఇష్టం. ఆ క్లైమాక్స్ కూడా నాకు చాలా ఇష్టం. అలాంటి కథలు మళ్లీ వస్తే నేను చేస్తాను. సోషల్ మీడియా అకౌంట్లకు ఆధార్‌ని లింక్ చేయడం మన బాధ్యత అని నేను అనుకుంటాను. చిరంజీవి గారితో ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్ లాంటి స్టోరీని చేయాలనే కోరిక ఉంది. నా గ్యారేజ్‌లో ఉన్న రాయల్ ఎన్ ఫీల్డ్, మహేంద్ర థార్ అంటే నాకు చాలా ఇష్టం. 1968 షెల్బీ జీటీ 500 మస్టంగ్ మోడల్ కారు అంటే మరింత ఇష్టం. డ్రీమ్ కారు లాంటిది. కచ్చితంగా ఎప్పటికైనా సరే ఆ కారుని కొంటాను.

# టిల్లు గాడి ఫస్ట్ లవ్ స్టోరీ



టాలీవుడ్ యూత్ ఐకాన్ సిద్దు జొన్నలగడ్డ తన స్టయిలిష్ నటనతోనే కాదు, నిజ జీవితంలో జరిగిన కొన్ని సంఘటనలతోను అభిమానులను ఆకట్టుకుంటున్నాడు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సిద్దు తన ఫస్ట్ లవ్ స్టోరీను పంచుకుంటూ ప్రేక్షకుల మనసులు తాకేలా చేశాడు. ఆయన చెప్పిన వన్ సైడ్ లవ్ కథ ప్రస్తుతం సోషల్ మీడియా హాట్ టాపిక్ గా మారింది. లవ్ అనే ఫీలింగ్‌ని దాటకుండా ఎవరు ఉండలేరు. జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు ఎవరో ఒక్కరిపైనా ఆ ఫీలింగ్ ఖచ్చితంగా కలుగుతుంది అంటూ సిద్దు తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నాడు.నేను కేంద్రీయ విద్యాలయంలో చదువుకునేవాడిని. 7వ తరగతిలోనే ఒక అమ్మాయిపై ప్రేమ కలిగింది. కానీ ఆమెకు నేను ఎప్పుడూ చెప్పలేదు. పదవ తరగతి చివరికి వచ్చినప్పుడు, స్కూల్ చివరి రోజు ఆమె దగ్గరకు శ్లామ్ బుక్ తో వెళ్లాను. ఆమె తన ల్యాండ్ లైన్ నంబర్ రాసి, ఒక లుక్ ఇచ్చి%ౌ% సైకిల్ పై వెళ్లిపోయింది. ఆ సీన్ ఇప్పటికీ క్లియర్‌గా గుర్తుంది అని గుర్తు చేసుకున్నాడు. ఆ తరువాత ఆ అమ్మాయి ఎవరి జీవితంలోకి వెళ్ళిందో, ఎలాంటి ప్రయాణం కొనసాగించిందో తెలియదు. అయితే సిద్దు మాత్రం మళ్లీ ఆమెని కలవలేదట.కొన్నేళ్ల తర్వాత ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె ప్రొఫైల్ చూశాను. అప్పటికే ఆమెకు పెళ్లయింది. పిల్లలు కూడా ఉన్నారు. నేరుగా మాట్లాడకపోయినా, అప్పుడప్పుడు ఆమె ప్రొఫైల్ చూస్తుంటాను అంటూ మనసులోకి దాచుకున్న ప్రేమని బయటపెట్టాడు. సిద్దు ఇలా తన 'రియల్ లైఫ్ రాధిక' గురించి చెప్పిన వెంటనే, నెటిజన్లు 'ఆమె ఎవరు?', 'ఇప్పటికీ టచ్‌లో ఉన్నారా?', 'ఫోన్ నంబర్ ఇచ్చిన అమ్మాయి తానేనా "టిల్లు రాధిక"కి ప్రేరణ ఆమేనా?' అంటూ ఆసక్తికర చర్చలు మొదలుపెట్టారు. సిద్దు సినిమాల విషయానికొస్తే%ౌ% ప్రస్తుతం తెలుసు కదా అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా ఓ ట్రయాంగిల్ లవ్ స్టోరీ కాగా, నీరజ కోన దర్శకత్వంలో ఈ మూవీ తెరకెక్కింది. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, పాటలు సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. 17న

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567